




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 189 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 15 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 189 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 15 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# ఓడినా అడుగు ముందుకే వేశాం...
# విజయం సాధించాం

## మనం నిలదొక్కుకోవడమే కాదు... నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం




- జనసేన 12వ ఆవిర్భావ సభ
- పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద జయకేతనం సభ
- పవన్ కల్యాణ్ ఆవేశపూరిత ప్రసంగం
- పవన్ కల్యాణ్ ఆవేశపూరిత ఆ రోజు కరెంట్ షాక్ తగిలిన నాకు తెలంగాణ గడ్డ పునర్జన్మనిచ్చింది: పవన్ కల్యాణ్
- పవన్ కల్యాణ్ ఆవేశపూరిత తెలంగాణ కోటి రతనాల వీణ అని కొనియాడిన పవన్ కల్యాణ్
- పవన్ కల్యాణ్ ఆవేశపూరిత పవన్ కల్యాణ్ ఆవేశపూరిత మా అన్న గద్దరన్న అంటూ ఎమోషనల్ స్పీచ్





వివరాలు 2లో..



## పవన్ ను ఇబ్బందులకు గురిచేసిన ఆ రోజులు మర్చిపోలేం

- జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ
- పిఠాపురం మండలం చిత్రాడ వద్ద జయకేతనం సభ
- హాజరైన నాదెండ్ల మనోహర్
- తనతో పాటు నడిచిన ప్రతి ఒక్కరినీ పవన్ గౌరవించారని వెల్లడి
- జనసేన ఎప్పుడూ ఒకేలా ఉందని ఉద్ఘాటన

---

### చిరంజీవికి అరుదైన గౌరవం..
## యూకే పార్లమెంట్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు




పెన్ పవర్ డెస్క్:మెగాస్టార్ చిరంజీవి నట ప్రస్థానంలో మరో అరుదైన గౌరవం దక్కింది. తెలుగు సినీ రంగంలో సుమారు 40 ఏళ్లకు పైగా ఆయన అందిస్తున్న విశేష సేవలను యూకే పార్లమెంట్ గుర్తించింది. ఈ సందర్భంగా యూకే పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్ వేదికగా మెగాస్టార్ చిరంజీవిని

వివరాలు 2లో..

---

### వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం...
## సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బీఆర్ నాయుడు

- అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం
- సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందించిన బీఆర్ నాయుడు
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు నేడు ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించారు. రేపు (మార్చి 15) అమరావతిలోని వెంకటపాలెంలో జరగనున్న శ్రీనివాస కల్యాణం కార్యక్రమానికి రావాలంటూ సీఎంను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతేగాకుండా, సీఎం చంద్రబాబుకు స్వామివారి ప్రసాదం

వివరాలు 2లో..

---

### నామినేటెడ్ పదవులకు పేర్లను సిఫారసు చేయకుండా
## కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారు

- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- నామినేటెడ్ పోస్టుల కోసం కసరత్తు చేస్తున్నామని వెల్లడి
- పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు అని స్పష్టీకరణ
- పార్టీ కోసం శ్రమించిన వారి వివరాలు పంపాలని నేతలకు ఆదేశం

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబు నేడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తులు చేస్తున్నామని చెప్పారు. నామినేటెడ్ పదవులకు పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికే నామినేటెడ్ పదవులు ఇస్తున్నాం... పార్టీ కోసం

---

## జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే సమయం సరిపోదు

- పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- హాజరైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి
- జగన్ పై విమర్శనాస్త్రాలు
- ప్రాణం ఉన్నంత వరకు పవన్ తోనే ఉంటానని ప్రతిజ్ఞ



పెన్ పవర్ డెస్క్:జనసేన పార్టీ ఆవిర్భావ సభలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ధ్వజమెత్తారు. జగన్... నువ్వు

వివరాలు 2లో..

---

## కిమ్ జోంగ్ ఉన్ తో ఇప్పటికీ నాకు మంచి సంబంధాలు ఉన్నాయి

- కిమ్ ఒక అణుశక్తి అన్న డొనాల్డ్ ట్రంప్
- మనం అణ్వాయుధాలను తగ్గించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య
- ఉత్తరకొరియా, ఇండియా, పాకిస్థాన్ వద్ద కూడా అణ్వాయుధాలు ఉన్నాయన్న ట్రంప్

పెన్ పవర్ డెస్క్:ఉత్తరకొరియా నియంత కిమ్ జోం గ్ ఉన్ గురించి అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కిమ్ తో తనకు ఇప్పటికీ మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన చెప్పారు. కానీ, కిమ్ ఒక అణుశక్తి అని వ్యాఖ్యా

వివరాలు 2లో..



---

## ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె


- వారంలో ఐదు రోజుల పని దినాలతో పాటు వివిధ డిమాండ్లపై ఐబీఏతో చర్చలు
- చర్చలు సఫలం కాలేదని యూఎఫ్‌బీయూ వెల్లడి
- సమ్మెకు పిలుపునిచ్చిన తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ

వివరాలు 2లో..




---

### మార్చిలోనే మండుతోంది...
## 40 డిగ్రీల పైకి చేరుకున్న ఉష్ణోగ్రతలు



వివరాలు 2లో..

- సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతుందని వెల్లడి
- రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని వెల్లడి
- హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతోందన్న వాతావరణ కేంద్రం

---



## జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడు

పెన్ పవర్ డెస్క్: జయకేతనం సభలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలు నవ్వు తెప్పించే విధంగా ఉన్నాయని అన్నారు. జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడని, మరో 20 ఏళ్ల వరకు కలలు కంటూనే ఉండాలని జగన్ కు నా సలహా అని పేర్కొన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో మొన్నటి ఎన్నికల్లో చూశామని తెలిపారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని నాగబాబు పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు, జనసైనికులకు రుణపడి ఉన్నామని స్పష్టం చేశారు. "పవన్ పుట్టినప్పుడు కూడా తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదు...

వివరాలు 2లో..

- జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- హాజరైన నాగబాబు
- జగన్ పై విమర్శలు
- ఇటీవల జగన్ వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని వెల్లడి

## ఎడిటర్ వ్యూ

# ఇండియాలో సైతం అక్రమ వలసలపై కఠిన చట్టం

అక్రమంగా దేశంలోకి చొరబడడం.. వారి ప్రాబల్యం పెరిగిన వెంటనే స్థానికులపై దాడులకు తెగబడడం అక్రమ వలసదారులకు సర్వసాధారణం అయిపోయింది. ముఖ్యంగా.. మయన్మార్, బంగ్లా దేశ్ నుంచి దేశంలోని అక్రమంగా చొచ్చుకు వస్తున్న అక్రమ వలసలతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్థానికంగా రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తున్న ఆయా వర్గాలు.. అంతర్గత భద్రతకు ముప్పుగా మారాయి. కొన్ని సరిహద్దు రాష్ట్రంలోని పాలకులు వారి ప్రవేశాల్ని అనుమతిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా? ఇప్పటి వరకు సమర్థనీయమైన చర్యలు మాత్రం చేపట్టిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలోనే.. కేంద్ర ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. వారిని తిరిగి ఆయా దేశాలకు తరలించేందుకు కసరత్తులు చేస్తోంది.దేశంలో అక్రమ వలసలపై చర్యలను ముమ్మరం చేస్తూ కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్యల్ని వేగవంతం చేశాయి. వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు సహా ఇతర చొరబాటుదారులను గుర్తించి, వారిని బహిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే అంశంపై గత నెలలో స్పందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. నకిలీ పత్రాల ద్వారా బంగ్లాదేశ్, రోహింగ్యా అక్రమ వలసదారులకు సాయపడుతున్న నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారి ప్రవేశాన్ని కష్టతరం చేసే కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు గత మూడు నెలలుగా దేశవ్యాప్తంగా వందలాది మంది అక్రమ బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను గుర్తించారు. వారిని అరెస్టులు చేస్తూ.. నిర్బంధంలోకి తీసుకుంటున్నారు.జనవరి మొదటి వారంలో దిల్లీ పోలీసులు నిర్వహించిన సోదాల్లో.. దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఎనిమిది మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు? వీరంతా 2012 నుంచి దేశంలో దర్జాగా నివసిస్తున్నట్లు గుర్తించారు. దిల్లీ పోలీసులు సౌత్ వెస్ట్ డిస్ట్రిక్ట్ లో వెరిఫికేషన్ డ్రైవ్ నిర్వహించగా.. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్న మరో ఐదుగురు బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. మార్చి 11న చొరబాటుదారుల కోసం మరోమారు సోదాలు నిర్వహించగా.. మరికొంత మంది బంగ్లాదేశ్ ముస్లీంలు బయటపడ్డారు. వీరంతా.. నకిలీ పత్రాలను సృష్టించి దేశంలో అక్రమంగా ప్రవేశించినట్లుగా గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా దిల్లీలో అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశ్ జాతీయులను గుర్తించేందుకు ఆపరేషన్ ప్రారంభించాలని పోలీసులను ఆదేశించిన తర్వాత పోలీసులు దేశ రాజధాని అంతటా తనిఖీలు నిర్వహిస్తున్నారు. దేశ రాజధానిలో నివసిస్తున్న అనేక మంది అక్రమ వలసదారులు ఈ ప్రాంతంలో తీవ్రమైన నేర కార్యకలాపాలతో ముడిపడి ఉన్నట్లు ఈ సోదాల్లో వెల్లడైంది.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు 15 మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. వారు వ్యభిచారం కోసం మైనర్ బాలికలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే.. మార్చి 10న మహారాష్ట్రలోని థానేలోని సెషన్స్ కోర్టు ఒక బంగ్లాదేశ్ జాతీయుడిని దేశంలోకి అక్రమంగా ప్రవేశించి నివసిస్తున్నందుకు దోషిగా నిర్ధారించింది. 1946 నాటి విదేశీయుల చట్టంలోని సెక్షన్ 14 కింద అతను దోషిగా తేలింది. విచారణలో, అతను తాను బంగ్లాదేశ్ జాతీయుడినని, ఒక ఏజెంట్‌కు రూ. 20,000 చెల్లించి భారతదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినట్లుగా అంగీకరించాడు.ఇలా.. ఒకటి రెండు చోట్ల కాదు.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లింలు భారీ ఎత్తున నివసిస్తున్నట్లు నిఘా వర్గాలు, భద్రతా దళాలు అంచనాకు వచ్చాయి. వీరంతా.. వివిధ నేరాల్లో పాల్గొంటూ.. దేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా కేంద్రం అనుమానిస్తోంది. ఈ కారణంగా.. అమెరికా ప్రభుత్వం నిర్వహించినట్లుగా దేశ వ్యాప్తంగా విస్తృతంగా సోదాలు నిర్వహించి, అక్రమ వలసదారుల్ని దేశం నుంచి తరిమేయాలని చూస్తున్నారు. ఇందుకోసం.. అక్రమ వలసదారులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేయడం, వారిని ప్రత్యేక నిర్బంధ కేంద్రాలకు తరలించాలని చూస్తోంది. మరోవైపు.. సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం ద్వారా, అక్రమ ప్రవేశాలను నిరోధించడంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం.. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె నిర్మించడం, వలసదారులు బోర్డర్ దాటకుండా నిరోధించేందుకు చర్యలు చేపడుతోంది.దేశంలోని అక్రమ వలసలను నియంత్రించేందుకు, విదేశీయుల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టంతో ముందుకు వచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025 పేరుతో రూపొందించిన ఈ బిల్లులో అక్రమ వలసల్ని నిరోధించేందుకు చర్యలు చేపట్టింది. ఈ బిల్లును మార్చి 11, 2025న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఇందులో.. అక్రమ వలసల నిరోధానికి.. కఠిన శిక్షలు అమలు చేయాలని సూచించారు. అందులో భాగంగా.. పాస్‌పోర్టు లేదా వీసా లేకుండా భారత్‌లోకి ప్రవేశించే విదేశీయులకు రూ.5 లక్షల వరకు జరిమానా, ఐదేళ్ల జైలుశిక్ష విధించేందుకు న్యాయస్థానాలకు అవకాశం కల్పించారు. అలాగే.. డాక్యుమెంట్లు ఫోర్జరీ చేసి ప్రవేశించే వారికి ఏడేళ్ల వరకు జైలుశిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించేలా.. చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. దాంతో పాటే.. విదేశీయుల రాకపోకలు, నివాసం, పర్యటనలను పర్యవేక్షించేందుకు కేంద్రానికి పూర్తి అధికారం ఉంటుందని ఈ బిల్లు ద్వారా కేంద్రం స్పష్టం చేసింది.

# ఓడినా అడుగు ముందుకే వేశాం.. విజయం సాధించాం: పవన్ కల్యాణ్

పిఠాపురం: ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం శివారులోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఆవిర్భావ సభలో ఆయన ప్రసంగించారు. "మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం" అని పవన్ వివరించారు."నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును జైలుకు పంపారు. నాపై చేయని కుట్రలేదు. కుంతంత్రాలు లేవు. ఎన్నికల్లో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని హేళన చేశారు. మనం రికార్డులను బద్దలు కొట్టాం. చాలెంజ్ చేసిన ఆ తొడలను బద్దలు కొట్టాం. ఏపీ అసెంబ్లీలో 21 ఎమ్మెల్యేలు, రెండు పార్లమెంట్ ఎంపీలతో అడుగుపెట్టాం. దేశమంతా తలతిప్పి చూసేలా 100 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాం." అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అన్ని ఒక్కడినే అయి 2014లో జనసేన ను స్థాపించానని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. జనసేన 12 ఆవిర్భావ దినోత్సవ సభలో ఆయన మాట్లాడారు. "2018లో పోరాట యాత్ర చేశాం. ఓటమి భయం లేదు కాబట్టే 2019లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాం. మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం.. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం ఒడినప్పుడు 2019లో మీసాలు మెలేశారు. జబ్బలు చరిచారు. కొడలు కొట్టారు. మన ఆడపడుచులను అవమానించారు. ప్రజలను నిరంతరం హింసించారు. ఇందేం న్యాయమని అడిగితే జనసైనికులపై కేసులు పెట్టారు. జైళ్లల్లోకి పంపారు." అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో చిత్రాడ వద్ద నిర్వహించారు. ఈ సభలో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. 2014లో అన్నీ తానై పార్టీ పెట్టానని, అనేక కష్టాలను ఎదుర్కొని ప్రస్థానం కొనసాగించానని వెల్లడించారు. 2019లో ఎన్నికల్లో పోటీ చేశామని... ఓడిపోయినా అడుగు ముందుకే వేశామని అన్నారు. "మనం నిలబడ్డాం... పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం... మనం నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మెలేశారు, జబ్బలు చరిచారు, తొడలు కొట్టారు, మన ఆడపడుచులను అవమానించారు, ప్రజలను నిరంతరం హింసించారు. ఇదేం న్యాయం అని మన జనసైనికులు, వీరమహిళలు అడిగితే, గొంతెత్తితే వాళ్లపై కేసులు పెట్టారు, జైళ్లలో పెట్టారు. నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న టీడీపీ నాయకుడ్ని అక్రమ కేసుల్లో జైల్లో బంధించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, వారి సీనియర్ నేతలను రోడ్డు మీదికి రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడ్ని అయితే వారు తిట్టని తిట్టు లేదు, చేయని అవమానం లేదు, చేయని కుట్ర లేదు.
అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి చరిచిన ఆ తొడలను బద్దలు కొట్టాం. ఏపీ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలతోటి, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతోటి అడుగుపెట్టాం. దేశం అంతా తలతిప్పి చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించాం... ఇవాళ జయకేతనం ఎగరేస్తున్నాం.... జై జనసేన" అంటూ పవన్ ప్రసంగించారు.

# పవన్ ను ఇబ్బందులకు గురిచేసిన ఆ రోజులు మర్చిపోలేం: నాదెండ్ల మనోహర్

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ వద్ద ఏర్పాటు చేశారు. జయకేతనం పేరిట ఏర్పాటు చేసిన ఈ భారీ సభకు లక్షలాదిగా జనసైనికులు, వీరమహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రసంగించారు. నాడు మన నాయకుడు పవన్ ను అనేక ఇబ్బందులకు గురిచేశారని, ఆ రోజులను మర్చిపోలేమని అన్నారు. కష్ట సమయంలో... ఆర్థికంగా నిలబడలేని వ్యక్తులు కూడా పార్టీ కోసం నిలబడ్డారని నాదెండ్ల పేర్కొన్నారు. తనతో పాటు నిలబడిన ప్రతి ఒక్కరినీ పవన్ గౌరవించారని వెల్లడించారు. జనసేన ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడిందని గుర్తుచేశారు. ఇవాళ జనసేన పార్టీలో 12.32 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారని నాదెండ్ల తెలిపారు. ఎంతో కష్టమైన ప్రస్థానంలో, అనేక అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నామని వివరించారు. నాడు రాజమండ్రిలో లాంగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించినప్పుడు... ఎక్కడ్నించి వచ్చారో కానీ లక్షల మంది జనం వచ్చి పవన్ కు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు."జనసేన పార్టీ ఎప్పుడూ ఒకేలా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలో ఉన్నప్పుడు మరో విధంగా లేము. 2019లో జనసేనకు భవిష్యత్తు ఉందా అనే సందర్భంలోనూ కార్మికులకు భరోసా ఇచ్చాం. విలువలతో కూడిన రాజకీయం చేశారు కాబట్టే పవన్ ను ప్రజలు నమ్మారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ అదేమీ టెక్నికల్ ఫిగర్ కాదు, స్టాటిస్టికల్ పాయింట్ అంతకన్నా కాదు... అది పవన్ పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం. అమరావతి రైతులు ఆందోళన చెందుతుంటే నిలబడింది ఎవరు? ఢిల్లీకి వెళ్లి ఆ రోజు మొట్టమొదటిసారిగా బీజేపీ నేతలతో సమావేశమై... మీరు ఆంధ్రప్రదేశ్ ను రక్షించాలి, రైతాంగాన్ని రక్షించాలి... రాజధాని కోసం ఉదారంగా భూములు ఇచ్చిన రైతులు, మహిళలపరిస్థితి పట్ల మీరు ఎందుకు స్పందించరు అని పవన్ కల్యాణ్ ఆ రోజునే వారిని అడిగారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం ప్రకటించిన ఐదో రోజున పవన్ కల్యాణ్ పార్లమెంటుకు వెళ్లి అమిత్ షాతో చాలా గట్టిగా మాట్లాడి, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకవరణ చేయొద్దని స్పష్టం చేశారు. మనం ఏ విధంగా ముందుకు వెళ్లామో ఆలోచించాలి... ఒక సీటు కోసమో, పదవి కోసమో కాదే. ఇవాళ రాష్ట్ర మంత్రివర్గంలో మీ తరఫున మేం ఉన్నామంటే, అది మీకు సేవలు అందించడం కోసమే. మన జనసైనికుల్లో కూడా ఒక ఆలోచన రావాలి... మార్పు కోరారు మీరు... ఆ మార్పును నిలబెట్టుకోవాలి. కూటమి ప్రభుత్వం అన్నాక కొన్ని ఇబ్బందులు, కష్టాలు ఉంటాయి... కానీ మనకు బాధ్యత కూడా పెరిగింది. ఇతర పార్టీలకన్నా మన నాయకుడికి, మన నేతలకు, మన జనసైనికులకు ఎక్కువ బాధ్యత ఉంటుంది. ప్రతిపక్ష ఓటు చీలనివ్వను అని ఆ రోజు ఆయన ఇప్పటం గ్రామంలో ప్రతిజ్ఞ చేశారు. దానికి అనుగుణంగా మనం కష్టపడి పనిచేశాం. దయచేసి పార్టీ శ్రేణులు చిన్న చిన్న విషయాలకు గొడవపడొద్దు. మన కూటమి ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు కలిసి ముందుకెళ్లాలి. గత ప్రభుత్వ ఐదేళ్లలో పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఇంత ఆర్థిక నష్టం ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి కష్ట సమయంలో మీరు తోడుగా ఉండాలి" అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

# ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె

వారంలో ఐదు రోజుల పని దినాలతో పాటు పలు డిమాండ్లపై ఇండియన్ బ్యాంకు అసోసియేషన్స్ (ఐబీఏ)తో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్త సమ్మెను ప్రకటించింది.ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగులు, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలన్న అంశాలు యూఎఫ్‌బీయూ డిమాండ్లలో ఉన్నాయి. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని, ఇవి ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని యూఎఫ్‌బీయూ ఆందోళన వ్యక్తం చేస్తోంది. గ్రాట్యుటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ. 25 లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపును ఇవ్వాలని తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తోంది.

## నామినేటెడ్ పదవులకు పేర్లను సిఫారసు చేయకుండా

# కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

శ్రమించిన వారి వివరాలను నేతలు అందజేయాలి అని చంద్రబాబు స్పష్టం చేశారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తామని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా 21 ప్రధాన ఆలయాలకు చైర్మన్లను నియమిస్తామని వెల్లడించారు. కాగా, నామినేటెడ్ పదవుల కోసం ఇప్పటివరకు 60 వేల దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. దరఖాస్తు పంపిన మొదటిసారే పదవి రాలేదని అనుకోవద్దని, రెండేళ్ల పదవీకాలం ముగిశాక మిగతా వారికి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నామినేటెడ్ పదవులు తీసుకున్న వారి పనితీరును పర్యవేక్షిస్తున్నామని అన్నారు. నేతలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత హుందాగా ఉన్నారో, ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలని సూచించారు. టీడీపీ నేతలు ఏ స్థాయిలోనూ వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం చేశారు. నేను ఈ విధంగా చెబుతుంటే... వైసీపీకి ఓటేసిన వారికి పథకాలు ఇవ్వొద్దు అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.
సంక్షేమ కార్యక్రమాల అమలులో వివక్ష ఉండదని ఉద్ఘాటించారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ సంబంధాలు వేరు అని వ్యాఖ్యానించారు. గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా చూసే బాధ్యత మంత్రులదేనని వివరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రులు వారి జిల్లాల్లో పర్యటనల సంఖ్య పెంచాలని సూచించారు. కూటమిలోని మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు.

# జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే సమయం సరిపోదు

- మొదటి పేజీ తరువాయి

మీ నాన్నను అడ్డంపెట్టుకుని ముఖ్యమంత్రివి అయ్యావు... మా నాయకుడు పవన్ కల్యాణ్ స్వశక్తితో ఎదిగారు అని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చిన్న చిన్న వాళ్లనే అరెస్ట్ చేస్తున్నారని, స్కాములు చేసి కోట్లు సంపాదించిన వారిని అరెస్ట్ చేయలేదని బాలినేని విచారం వ్యక్తం చేశారు.
తాను వైసీపీ నుంచి బయటికి వస్తానా, లేదా అని చాలామంది సందేహించారని వెల్లడించారు. తనను జనసేనలోకి తీసుకువచ్చింది నాగబాబు అని తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు పవన్ కల్యాణ్ తోనే ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. పిఠాపురం సాక్షిగా తాను అన్నీ నిజాలే చెబుతానని అన్నారు. "నాడు నా మంత్రి పదవిని జగన్ తీసేశారు... అందుకు నేనేమీ బాధపడలేదు. నా ఆస్తులను, నా వియ్యంకుడి ఆస్తులను జగన్ లాగేసుకున్నారు. చేసిన పాపాలు ఎక్కడికి పోవు అని జగన్ తెలుసుకోవాలి. జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే ఈ సమయం సరిపోదు... మరోసారి చెబుతా" అని బాలినేని వివరించారు.ఇక, పవన్ కల్యాణ్ తో ఓ సినిమా నిర్మించాలని ఉందని బాలినేని తన మనసులో మాట వెల్లడించారు.

# వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం... సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బీఆర్ నాయుడు

- మొదటి పేజీ తరువాయి

అందజేశారు. వెంకటపాలెంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కల్యాణం ఏర్పాట్ల గురించి బీఆర్ నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చైర్మన్ బీఆర్ నాయుడుకు, టీటీడీ బోర్డు సభ్యులకు సూచించారు.
కాగా, చంద్రబాబును కలిసిన వారిలో టీటీడీ పాలకమండలి సభ్యులు, టీటీడీ ఈవో, జేఈవో కూడా ఉన్నారు.

## కిమ్ జోంగ్ ఉన్ తో ఇప్పటికీ నాకు

# మంచి సంబంధాలు ఉన్నాయి

- మొదటి పేజీ తరువాయి

నించారు. ఏం జరుగుతుందో చూద్దామని అన్నారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. మన దగ్గర చాలా ఆయుధాలు ఉన్నాయని... వాటి శక్తి చాలా ఎక్కువని ట్రంప్ చెప్పారు. మనం అణ్వాయుధాల సంఖ్యను తగ్గించగలిగితే అది గొప్ప విజయం అవుతుందని అన్నారు. అణ్వాయుధాలను తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉత్తరకొరియా, ఇండియా, పాకిస్థాన్ వద్ద కూడా అణ్వాయుధాలు ఉన్నాయని అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు ఉత్తరకొరియా అణ్వాయుధాల విధానంలో ఎలాంటి మార్పునైనా సూచిస్తున్నాయా? అనే ప్రశ్నకు వైట్ హౌస్ అధికారి మాట్లాడుతూ... ట్రంప్ తన తొలి పదవీకాలంలో చేసినట్టుగానే ఉత్తరకొరియాను అణ్వాయుధ రహితంగా చేస్తారని చెప్పారు. ట్రంప్ తన తొలి పదవీకాలంలో కిమ్ తో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే.

## చిరంజీవికి అరుదైన గౌరవం.. యూకే పార్లమెంట్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

- మొదటి పేజీ తరువాయి

సత్కరించనున్నారు. బుధవారం (2025 మార్చి 19న) ఈ అరుదైన గౌరవాన్ని చిరంజీవి అందుకోనున్నారు. అయితే, ఒక నటుడిగానే కాకుండా, సమాజంలో బాధ్యత గల వ్యక్తిగా ఈ అవార్డును చిరు సొంతం చేసుకోనున్నారు. ఈ క్రమంలో మెగా ఫ్యాన్స్?తో సినీ వర్గాలు చిరంజీవికి శుభాకాంక్షలు చెబుతూ పోస్టులు పెడుతున్నారు. బ్రిడ్జ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో లేబర్ ఎంపీ నవేందు మిశ్రా హోస్ట్‌గా వ్యవహరించనున్న ఈ కార్యక్రమంలో యూకే పార్లమెంట్‌కు చెందిన గౌరవ సభ్యులు అటెండ్ అవ్వనున్నారు.

# జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడు

- మొదటి పేజీ తరువాయి

ప్రజల కోసం నిలబడే వ్యక్తి పవన్ కల్యాణ్. పవన్ లా గొప్ప వ్యక్తి మాదిరిగా తయారవ్వాలి... లేకుంటే ఆయన అనుచరుడిగానైనా ఉండాలి. మరో రెండు మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చినందుకు, ఇవాళ జనసేన పార్టీ ఆవిర్భావ సభా ముఖంగా పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. దేవుడు అడిగితేనే వరాలు ఇస్తాడు... అడగకుండానే వరాలు ఇచ్చే వ్యక్తి పవన్ కల్యాణ్. నేను జనసైనికుడ్ని అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నా. పిఠాపురంలో ఘనవిజయం సాధించే విషయం పవన్ కల్యాణ్ కు ముందే తెలుసు. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణం అని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ. పిఠాపురంలో విజయానికి పవన్, ప్రజలే కారణం" అని నాగబాబు పేర్కొన్నారు.

## మార్చిలోనే మండుతోంది...

# 40 డిగ్రీల పైకి చేరుకున్న ఉష్ణోగ్రతలు

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణలో ఉష్ణోగ్రతలు మార్చి నెలలోనే 40 డిగ్రీల పైకి చేరుకున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపింది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతున్నట్లు వెల్లడించింది.ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతో పాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉన్నట్లు పేర్కొంది. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది. శనివారం మరో ఏడు జిల్లాల్లోను 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, ఈ జిల్లాలకూ ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని తెలిపింది.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ప్రజలకు చెప్పాల్సిన లెక్క చెప్పలేదు.

- సభలు పెట్టడానికి కోడ్ అడ్డొచ్చిందట
- కోట్ల రూపాయల లెక్క ప్రజలకు చెప్పనట్టేనా?






**కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 14 :**ఒక సంస్థకు గాని లేదా మరి ఏదైనా విషయంలో గానీ ప్రతి ఒక్క దానికి ఇచ్చిన సొమ్ముకు పెట్టిన ఖర్చుకు ఆడిట్ అనేది ఉంటుంది.కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ఖర్చు పెట్టిందో మరలా కేంద్రానికి,అదే విధంగా ప్రజలకు ప్రభుత్వాలు లెక్కలు చెప్పడం వింటుంటాం.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కోసం ఉపాధి హామీ పథకం కింద ఒక్కో మండలానికి లక్షల్లో,కోట్లలో నిధులు కేటాయిస్తారు.వాటిని ప్రతి పంచాయితీ కి కొంత నిధి కేటాయించి పనులు చేపిస్తుంటారు.ఇచ్చిన నిధులను సక్రమార్గంలో ఖర్చు పెట్టారా లేదా అనే విషయంలో ప్రతి సంవత్సరం సోషల్ ఆడిట్ నిర్వహిస్తారు.ఈ ఆడిట్ లో మండలానికి ఒక ఎస్ఆర్పి,ప్రతి పంచాయితీకి ఒక డిఆర్పి నియమించి,నియమిత రోజుల్లో ప్రజల వద్దకు వెళ్లి పని యొక్క వివరాలు సేకరించి,కూలీల నుంచి వచ్చే ఫిర్యాదులు కూడా స్వీకరించి ఒక రోజు గ్రామ సభ పెట్టి పంచాయితీ కి వచ్చిన నిధులను వాటి ఖర్చుల వివరాలు ప్రజలకు తెలియపరిచేదే గ్రామసభ.ఇలా ప్రతి పంచాయతీ లో నిర్వహించి,మండల స్థాయిలో సోషల్ ఆడిట్(హియరింగ్) నిర్వహిస్తారు.మండలంలో నిర్వహించిన సోషల్ ఆడిట్ లో మండలానికి వచ్చిన నిధి,పెట్టిన ఖర్చు వివరాలు వెల్లడించడం జరుగుతుంది.ఈ సభలో ప్రజల యొక్క ఫిర్యాదులు కూడా స్వీకరిస్తారు.పై విషయం అంతా తెలిసిన విషయమే అయినప్పటికీ,కుక్కునూరు మండలంలో మాత్రం సోషల్ ఆడిట్ జరగలేదు.ఈ విషయంపై ఆరా తీయగా ఎన్నికల కోడ్ అడ్డొచ్చిందట.

**ఏ సభ కైనా ఎన్నికల కోడ్ ఒకటి కాదా?**

గ్రామస్థాయిలో మండల స్థాయిలో జరగాల్సిన సోషల్ ఆడిట్ కు ఎన్నికల కోడ్ అడ్డువస్తే,ఫిబ్రవరి 5న జరిగిన నిర్వాసితుల గ్రామ సభకు ఎన్నికల కోడ్ అడ్డు రాలేదా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు.కోట్ల రూపాయలు లెక్క తేల్చకుండా ఎన్నికల కోడ్ వంకతో డ్వామా లో హియరింగ్ చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రజల ప్రశ్నిస్తున్నారు.ఒక పక్క ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ, ఎక్కడా అవినీతి అక్రమాలకు తావు లేకుండా కేంద్రం ఇచ్చిన ప్రతి పైసాను లెక్కలు చూపుతూ అభివృద్ధి పథంలో వెళుతుంటే,మండలానికి వచ్చిన నిధులపై ప్రజలకు వివరించి చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కోడ్ లో ఆడిట్ చేయటం ఆంతర్యం ఏమిటి ?**

షెడ్యూల్ ప్రకారం ఆడిట్ కు ఆర్డర్ వచ్చినా,కోడ్ ముగిసిన తర్వాత అయినా హియరింగ్ జరపవచ్చుగా అనేది రాజకీయ నాయకుల ప్రశ్న.కోడ్ వంకతో హియరింగ్ జరగకపోవడం పట్ల ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.కోట్ల రూపాయలకు లెక్కలు చెప్పాల్సిన అధికారులే కోడ్ అడ్డుపెడితే,ప్రభుత్వానికి చెడ్డ పేరు రాదా అని కొందరు నాయకులు ప్రశ్న.డ్వామా లో హియరింగ్ ఉంటుందని ప్రకటన ద్వారా తెలపాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉంది.కానీ,ఈ విషయాన్ని గుట్టుగా చేయడం పట్ల అధికారులు తీరుపై ప్రజలు మండిపడుతున్నారు.ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులు పునరాలోచించి గ్రామస్థాయి నుంచి సోషల్ ఆడిట్ సభలు పెట్టి,మండల స్థాయిలో హియరింగ్ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

**మండల స్థాయి హియరింగ్ జరపాలి**

కోట్ల రూపాయలకు లెక్క ఎవరు చెప్పాలి.ఎన్నికల కోడ్ వంకతో డ్వామాలో హియరింగ్ చేస్తే,ప్రజలకు ఎవరు జవాబు దారి.ఇప్పుడు కోడ్ ముగిసింది.ప్రతి గ్రామంలో ఆడిట్ చేసిన వివరాలు గ్రామ సభలు పెట్టి వివరించాలి.అదేవిధంగా మండల స్థాయిలో హియరింగ్ నిర్వహించాలి.లేనిపక్షంలో ప్రజల పక్షాన సిపిఐ అండగా ఉంటూ,ధర్నాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం.అదేవిధంగా ఈ మధ్యకాలంలో అక్రమాలు వెలుగు తీసిన విలేకరులపై కొందరు వ్యక్తులు పని కట్టుకొని ఫిర్యాదులు చేపించడం,చేసేలా ప్రోత్సహించడం జరుగుతుందని ఇలా చేస్తే విలేకరును రెచ్చగొట్టడం తప్ప మరేమీ లేదని తెలియజేస్తున్నాం.అక్రమాలు బయట పెడితే సక్రమంగా ఉండేది పోయి,నియంతలా వ్యవహరిస్తే ప్రజలు గమనిస్తున్నారని,కోట్ల రూపాయల ఆడిట్ జరిగినప్పుడు వివరాల వెల్లడించకపోతే నాయకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నిస్తున్నాం. విలేకరులకు అండగా సిపిఐ పార్టీ ఎప్పుడు ఉంటుందని తెలియజేస్తున్నాం.

మైసాక్షి వెంకటాచారి.సిపిఐ పార్టీ కుక్కునూరు మండలం కార్యదర్శి.



**ఏపీఓ వివరణ**

ఈ విషయం పై కుక్కునూరు మండల ఏపీఓ హరి మాధవరావు ను వివరణ కోరగా,మండలంలో ఫిబ్రవరి 1నుంచి13 వరకు గ్రామాల్లో ఆడిట్ జరిగిందని,ఎన్నికల కోడ్ ఉండటం వలన ఫిబ్రవరి14న పబ్లిక్ హియరింగ్ ఏలూరు డ్వామా లో జరిగిందని తెలిపారు.



## ఈ రహదారి పె ఇంత నిర్లక్ష్యమా?



### పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ పాలకులు

### ప్రమాదాల బారిన వాహన చోదకులు

**సీతానగరం, పెన్ పవర్, మార్చి:14:**రహదారులు అభివృద్ధికి ప్రభుత్వం కోట్లు రూపాయలు ఖర్చు చేస్తామని ప్రకటనలు చేయడమే తప్ప రోడ్ల అభివృద్ధి పట్టించుకున్న దాఖలాలు అసలు కనిపించడం లేదు. సంక్రాంతికి పట్టణాల నుంచి గ్రామాలకు వెళ్లి ప్రజలకు గుంతలు లేని రోడ్డు చూపిస్తామని సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్ డి ఎకూటమి ప్రభుత్వం పెద్దలు పాలకులు చెప్పిన మాటలు గుంతల రహదారులు గాని మిగిలిపోయాయి, తప్ప రోడ్డుపై గత వైసిపి ప్రభుత్వం పాలకుల నుండి ఏర్పడిన గుంతలను పూడ్చే పరిస్థితి లేదని విమర్శలు వినిపిస్తున్నాయి, సీతానగరం మండలంలో రఘుదేవపురం నుంచి పురుషోత్తపట్నం వరకు ప్రధాన రహదారికి పెద్ద పెద్ద గుంతలే నిదర్శనం. వివరాల్లోకి వెళితే ఈ రహదారి అభివృద్ధిని ఆర్ అండ్ బి శాఖ పాలకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనితో రోడ్డు భారీగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు దర్శనమిస్తుంది. ఈ సమస్య మండల ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యేలకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలకులు అసలు
పట్టించుకోవడంలేదని
స్థానికులు మండిపడుతున్నారు, ఈ గుంతల్లో ద్విచక్ర వాహన చోదకులు భారీ వాహనాలు ప్రమాదాలు గురవుతున్నాయి, ఇదంతా జరుగుతున్న గతప్రభుత్వ పాలకులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంలో ఓటర్లు బుద్ధి చెప్పగా. ఈ కూటమి ప్రాంతం పాలకులు పెద్దలకు కూడా ఈ సమస్య పరిష్కరించాలని ఆలోచన జ్ఞానం కలగడం లేదని స్థానికులు వాపోతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం మండల నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు,

## భారీగా తరలి వెళ్లిన జనసైనికులు

**గంగవరం, పెన్ పవర్, మార్చి 14:**పిఠాపురంలో జరుగుతున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండలము నుండి భారీ స్థాయిలో జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. జనసేన వీర మహిళ సీతామహాలక్ష్మి ,జనసేన మండల కమిటీ అధ్యక్షుడు కే సిద్దు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు .స్థానిక వై జంక్షన్లో జనసేన నాయకులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చలో గంగవరం చలో పిఠాపురం అంటూ హుషారుగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గవర రాజు, గణేష్ ,ఏసు ,నాగు, చిన్నారెడ్డి, ఉపేంద్ర ,శివ, వెంకన్న, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.




## నెగ్గిపూడి లో ప్రభుత్వభూమి ఆక్రమణ

**పెనుమంట్ర, పెన్ పవర్, మార్చి 14:**మండలం లోని నెగ్గిపూడి గ్రామంలోని ఇరిగేషన్ ఆఫీస్, రైతు విశ్రాంతి భవనాల సమీపంలోని ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ పోరంబోకు స్థలం ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని మార్టేరు గ్రామ ఉప సర్పంచ్, వైసీపీ నాయకులు కర్రి వేణుబాబు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి, ఆ వివరాలు స్థానిక విలేకరులకు ఇచ్చారు.పంచాయతీ కార్యాలయం ఎదురుగా, ఇరిగేషన్ ఆఫీస్ ప్రక్కన అక్కడ పొలం ఉన్న ఆసామి ఈ అక్రమణకు పాల్పడి చెట్లు నరికి, ట్రాక్టర్ లో తరలించినా ఎవ్వరూ అడ్డుకోక పోవడం శోచనీయం అని ఆయన వాపోయారు.ఈ విధంగా ప్రభుత్వ పోరంబోకు స్థలాలు ఆక్రమించే వారిని విచారించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ ను కోరారు.





# పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 14:**మండలంలోని మెర్లపాలెం గ్రామ శివారు వాసంశెట్టివారిపాలెంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.పాఠశాల అంచనాల విలువ 24 లక్షల రూపాయలతో అదనపు గదుల నిర్మాణాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన నిధులను గ్రామస్థులు సేకరించి పనులు పూర్తి చేసి పాఠశాలను సిద్ధం చేసిన వారిని అభినందించారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా గ్రామస్తులు ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు.పాఠశాలకు అవసరమైన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు త్వరిగతిన పనులు పూర్తి చేస్తామని సత్యానందరావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. వెంకట రామన్ , ఎంఈఓ వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు జి మాణిక్యాలరావు .కె వి సత్యనారాయణ రెడ్డి ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, మెర్ల రాము,మలవరపు నాగరాజు వాసంశెట్టి నరేష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి1,11,116 రూ విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 14:**వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తున్నారు. శుక్రవారం వేకువ జామున ఆలయ సన్నిధిలో లో స్వామి వారి మేలుకొలుపు సేవ ఐశ్వర్య లక్ష్మీ హెూమం సుప్రభాత సేవ అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి వసంత మండపంలో అష్టోత్తర పూజ స్వామి వారి నిత్య కళ్యాణం లో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. జొన్నద గ్రామానికి చెందిన దాడి సత్యవంశి రెడ్డి శ్రావ్య దంపతులు వారి కుటుంబ సభ్యులతో వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో జరిగే నూతన అన్నదాన భవన నిర్మాణానికి లక్ష 11 వేల రూపాయలు విరాళం అందించారు వీరిని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ సూపరిండెంట్ రాంబాబు ఆ చందన వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేస్తారు.

## పవన్ కళ్యాణ్ స్పందించాలి

- 8అంశాల ఫ్లెక్సీతో సామాజిక వేత్త దూసర్లపూడి నిరసన



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 14 :**జిల్లా మంత్రి డిప్యూటీ సి ఎం జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజాహిత వెతలపై స్పందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు 8అంశాల ఫ్లెక్సీతో గాంధేయ మార్గంగా నిరసన చేపట్టారు. కాకినాడలో 8గ్రామాల విలీన సమస్యలు జిల్లా కేంద్రానికి కార్పోరేషన్ ఎన్నికలు ఆర్థిక సంఘం నిధులు,ముంపుకు గురవుతున్న కాకినాడ సామర్లకోట హైవే కెనాల్స్ ఉప్పుటేరు ప్రక్షాళన అనారోగ్యకర కోనో కార్పస్ వృక్షాలు తొలగింపు.. జి జి హెచ్ వికేంద్రీకరణ ప్రసూతి విభాగంలో బెడ్స్ పెంపు.. ఉప్పాడ తీరంలో రక్షణగోడ మడఅడవుల పెంపకం సంరక్షణ.. సాల్ట్ భూముల్లో విమానాశ్రయం.. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికి అన్యాయం జరగకుండా ఎం పి సీట్ల పెంపు .. పర్యటనల్లో వ్యక్తిగతం కాని వినతిపత్రాల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాటు అంశాలను కోరారు. నిజాయితీగా ప్రశ్నించే ప్రజాస్వామ్య గొంతుకలకు జవాబులు ప్రకటించాలన్నారు. జిల్లాకు ఏకైక మంత్రిగా డిప్యూటీ సి ఎం గా ప్రజాహిత వినతిపత్రాలు స్వయంగా స్వీకరించే ప్రక్రియకు పవన్ పర్యటనల్లో తగిన సమయం కేటాయించ క పోవడం వలన అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి వలన ప్రజాస్వామిక వాదుల్లో తీవ్ర అసంతృప్తి వుందని పేర్కొన్నారు.

# బంజారాల పవిత్ర పండుగ హెూళి





**బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో**

**టీ నర్సాపురం, పెన్ పవర్, మార్చ్ 14:** హెూళిపండుగనుసాంప్రదాయబద్ధంగాకృష్ణాపురంలోనిర్వహించారు . హెూలీ పండుగ సందర్భంగా సంఘ అధ్యక్షులు జరభల చందా నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారాలు చాలా పవిత్రంగా జరుపుకునే పండుగ హెూళి అని అన్నారు.

సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రకృతిలో ఉన్న సప్త రంగులు ఉన్నట్లే ప్రతి మనిషి జీవితంలో కష్ట సుఖాలు, లాభ నష్టాలు ఉండే హరివిల్లులు ఉంటాయనే సందేశం హెూళి పండుగ ఇస్తున్నదని అన్నారు.

సేవాలాల్ గుడి వద్ద భూక్యా రాములు,జరభల పూర్ణయ్య నాయక్ ఆధ్వర్యంలో భోగ్ భండారో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హెూళి దహన్ చేసిన తరువాత లంబాడీ మహిళలు బంజారా సాంప్రదాయ హెూళి నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో భూక్యా రాంబాబు,జరబల రమేష్. భూక్యా రాములు. ధరావత్ రాము,తేజావత్ చంద్రశేఖర్. భూక్యా భద్రమ్మ. జరబల అరుణ. భూక్యా ధనలక్ష్మి. జరభల సంధ్య. జరభల లలిత తదితరులు పాల్గొన్నారు.

.

# ఆదిత్యలో ఘనంగా డిజీలియంట్ 2కె25 వేడుకలు





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 14 :**స్థానిక సాంబమూర్తి నగర్లో గల ఆదిత్య మహిళా డిగ్రీ మరియు పి.జి. కళాశాలలో మేనేజ్మెంట్ విభాగంవారు 'డిజీలియంట్%-%2కె25' ను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జీనరేస్ అధిపతి మాధవ్ ప్రభాస్ పాల్గొన్నారని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిగ్రీ, పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా? బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ కళాశాలల్లో మేనేజ్మెంట్ విభాగం నుంచి అధిక సంఖ్యలో విద్యార్థినులు ప్లేస్మెంట్లో ఉద్యోగ అవకాశాలను దక్కించుకుంటున్నారని, దీనికి ముఖ్య కారణం విద్యార్థినులు టెక్నికల్ కోర్సులలో కూడా విజ్ఞానాన్ని కలిగి వుండటం అని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ మాట్లాడుతూ ఇటువంటి పర్సనాలిటి డెవలప్మెంట్ ప్రోగ్రాం వలన అకడమిక్ కోర్సులతో పాటు, కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసుకోవటం, డిజిటల్ మార్కెటింగ్ లోని నైపుణ్యాలను అలవరుచుకోవటం జరుగుతుందని అన్నారు. కళాశాలకు చెందిన మేనేజ్మెంట్ విద్యార్థినులు ప్రతి పోటీలలో విజయం సాధించటం అలవాటుగా మారిందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జీనరేస్ వ్యవస్థాపకులు మాధవ్ ప్రభాస్ జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇదే వేదికగా విద్యార్థినులకు డిజిటల్ మార్కెటింగ్ కు సంబందించిన అంశాలను క్లుప్తంగా వివరించారు. అలాగే ప్రస్తుతం డిజిటల్ మార్కెటింగ్ లో ఉన్న అపారమైన ఉద్యోగ అవకాశాలను వివరించి, విద్యార్థినులలో ప్రోత్సాహాన్ని కలిగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. నాగ శ్రీకాంత్, మేనేజ్మెంట్ విభాగాధిపతి జి. అబ్రహం, అధ్యాపక సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం- డా. చప్పిడి





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 14 :**కాకినాడ జిల్లా అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు, జిల్లా ఉప గవర్నర్ గోవిందరాజు అధ్యక్షతన క్లబ్ సభ్యులు నీలపాల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా తొండంగి మండలం ఎ. కొత్తపల్లి గ్రామంలో గల శ్రీ భువనేశ్వరి సహిత విజయేస్వర స్వామి వార్ల దేవస్థానం కథంబ వానవాసిని సంస్థానం నందు భక్తులకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా ఆలయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరి శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. చప్పిడి మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. శ్రీ కదంబ వనవాసిని సంస్థానం నందు నిత్యం అన్నదానం జరుగుతుందని ఇక్కడికి వచ్చే భక్తులకు బాటసారులకు పేదలకు ఎంతో వైభవంగా అన్నదానం చేయడం జరుగుతుందని ఇటువంటి మంచి కార్యక్రమంలో ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న శ్రీనివాస్ భాగస్వామి కావడం ఆ భగవంతుని ఆశీస్సులు అని అన్నారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ శిరీష మాట్లాడుతూ అలయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్న స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఈరోజు భగవంతుని సన్నిధిలో అన్నదానం చేయడం చాలా ఆనందకరమైన విషయం అని అన్నారు. ఆలయ ధర్మకర్త భూమానంద భారతి (గంగాధర్) ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందజేశారు,ఈ కార్యక్రమంలో డి సి ఎస్ అలై కిరణ్ కుమార్, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, క్లబ్ కోశాధికారి అలై కొత్త మెహర్ శ్రీరాములు, పద్మారామ్ క్లబ్ అధ్యక్షులు అలై పెంకే శివ, అలై కుమార్, అలై దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలకు బైక్ యాత్ర చేస్తున్న స్వామీజీకి సత్కారం

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 14:** ఉత్తరప్రదేశ్ లోని వారణాసికి చెందిన అంకుష్ రామనాథ్ స్వామీజీ వారణాసి నుంచి దేవాలయాల సందర్శనకు బైక్ యాత్ర చేస్తు జగ్గంపేట మీదుగా వెళుతున్న ఆయనకు శుక్రవారం భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఘనంగా సత్కరించారు. మోహన్ కృష్ణా రెసిడెన్సిలో రాత్రి ఆయనకి నిద్రించేందుకు వసతి ఏర్పాటు చేశారు. ఆయనకి ప్రయాణంలో ఆరోగ్య సమస్య రావడంతో వారిని డాక్టర్ కి చూపించి శనివారం ఉదయం మళ్లీ వారి ప్రయాణం కొనసాగే ఏర్పాటు చేయడం జరుగుతుంది అని నాగేంద్ర చౌదరి తెలియజేశారు.



## అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ డే వేడుకలు

- కొత్తపేట నియోజవర్గ పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్ ప్రెసిడెంట్ జి ఆర్ ఎస్ నాయుడు ఆధ్వర్యంలో






**రావులపాలెం పెన్ పవర్ మార్చ్ 14:** అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ డే రావులపాలెం ఆదిత్య ల్యాబ్ లో గురువారం సాయంత్రం ఎంతో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని కొత్తపేట నియోజక వర్గ రావులపాలెం రూరల్ పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్ ప్రెసిడెంట్ గార రామస్వామి నాయుడు ఆధ్వర్యంలో జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ డే ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీ ల్యాబ్ వేణుగోపాల్, చిన్ని, ప్రసాద్ పాల్గొని అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజారోగ్యంలో ప్రధాన పాత్ర పోషించిన రోగనిర్ధారణ విభాగానికి సంబంచిన ల్యాబ్ టెక్నీషియన్ డాక్టర్ తర్వాత డాక్టర్ లాంటి వారని డాక్టర్ కి వెన్నుముకగా ల్యాబ్ టెక్నీషియన్ పనిచేస్తారని తెలిపారు. అనంతరం కేకలు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ల్యాబ్ యూనియన్ ప్రెసిడెంట్ జి ఆర్ ఎస్ నాయుడు వైస్ ప్రెసిడెంట్ జి. బాలకృష్ణ, సెక్రెటరీ శంకర్ ల్యాబ్ టెక్నీషియన్ సీనియర్లను దుస్సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో హెూలీ జరుపుకోవాలి

- డా .బి .ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు



**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14:**కోనసీమ జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతు

ప్రజలు హెూలీని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా నడుచుకోవద్దని, సుముఖత లేని వారిపై లేదా ఇతరులపై రంగులు చల్లరాదని, హానికర సాయనాలు కలిగిన రంగులను ఉపయోగించవద్దని సూచించారు. రహదారులపై, పబ్లిక్ ప్రదేశాలలో హెూలీ నిర్వహించడం రంగులు చల్లడం వంటివి చేయరాదని, మితిమీరి ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.హెూలీ సందర్భంగా జిల్లాలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు, ఆకతాయిలను గుర్తించుటకు డ్రోన్స్ ఉపయోగిస్తున్నట్లు, ప్రత్యేక మొబైల్ పార్టీలు గస్తీ తిరగనున్నట్లు, ముఖ్య ప్రదేశాలలో పోలీస్ పికెట్లు వేసినట్లు, జిల్లా కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం సీసీటీవీల పర్యవేక్షణ కూడా జరుగునని తెలిపారు.ఎవరికైనా ఇబ్బంది కలిగి తే డయల్ 112 కి కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు .

## తాడిపూడిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 14:**తాడిపూడి గ్రామంలో జనసేన పార్టీ తాళ్లపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా కృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మండలంలోని నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు అందరూ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా మండలంలో అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంటా చిన్ని, జనసేన పార్టీ పలు గ్రామాల అధ్యక్షులు దేవన సత్తిబాబు, కాకర్ల సురేష్, బరిగంటి శ్రీను, నాయకులు యాండ్ర వెంకటేశులు, బొక్కా నాగేంద్ర, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఛలో పిఠాపురం కార్యక్రమానికి భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

## వికాస ఆధ్వర్యంలో ఈనెల 17న మెగా జాబ్ మేళా

● వికాసపిడి లచ్చారావు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 14 :**వికాస ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ సోమవారం ఉదయం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాసపిడి లచ్చారావ్ తెలియజేశారు.స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో వికాస ఆఫీస్ నందు మెగా జాబ్ మేళా లో హాల్మార్క్ గ్లోబల్ టెక్నాలజీస్ లి? కంపెనీలో జూనియర్ అకౌంటెంట్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు బి.కామ్, ఎం. కామ్, ఎం.బిఎ, (సి.ఎ ఇంటర్) ఉత్తీర్ణులైన (ఫ్రెషర్స్ మరియు ఎక్స్ పీరియన్స్ వారు, టాలీ, అకౌంటింగ్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో అవగాహన ఉన్న పురుష అభ్యర్థులు అర్హులు, మెనెన్ట్ ఫార్మా లిమిటెడ్లో మెడికల్ రిప్రెజంటేటివ్, నిట్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్లో అసిస్టెంట్ మేనేజర్, ఇండో ఎం.ఐ.ఎం, హ్యూండాయ్ మోబీస్, పానాసోనిక్ కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. అలాగే డి.యు.జి.కె.వై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు.

పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ. డిప్లొమో, డిగ్రీ %డ% బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సం॥లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.13,000/- నుండి రూ.35,000/- వరకు జీతం౦ఇన్సెంటివ్స్, భోజనం, వసతి %డ% రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది.

ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 17వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9 గం॥లకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌తో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7799376333, %ష్షష.జఱఝయిఖయిశీఎం.షశీఎ% సంప్రదించవలెను. తెలియజేశారు ఎవరిని నమ్మి ఎటువంటి డబ్బులు ఇవ్వవలసిందిగా ఉచితంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఎవరిని నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.

## టీ నర్సాపురం నుండి పిఠాపురం

మండల పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు



**టి.నరసాపురం,పెన్ పవర్,మార్చ్ 14 :** జనసేన పార్టీ స్థాపకులు , అధ్యక్షులు కూటమి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు, పోలవరం నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలతోపిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు టి.నరసాపురం మండల జనసైనికులు శుక్రవారం బారీగా తరలి వెల్లారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు అడపా నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు ఉవ్వెత్తున ఎగసిపడే ఉత్సాహంతో తమ అధినేత పవకళ్యాణ్ నిర్వహించే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు తరలి వెళ్ళటం సంతోషంగా ఉందన్నారు. పార్టీ ఆశయాలు సిద్దాంతాలకు అణుగుణంగా పనిచేస్తున్నాం అని తెలిపారు. రోజు రోజుకు జనసేన పార్టీ రాష్ట్ర మంతా విస్తృతంగా విస్తరిస్తూ పటిష్టమైన జనబాహుళ్యంలో ప్రజల మన్ననలు పొందుతూ డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ ఒక చరిత్ర ఐతే రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని మండల జనసేనపార్టీ అధ్యక్షుడు అడపా నాగరాజు అన్నారు. పోలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు చిర్రి బాలరాజు జనసేన పార్టీ కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం



**అల్లవరం, పెన్ పవర్, మార్చ్ 14.**అంబాజీపేట మండలం గంగలకుర్రు గ్రామం బూడిదవారిపేట కు చెందిన తరివెట్ల నాగ శుభశ్రీ అనే మహిళ కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. దానికి 10 లక్షలు వరకు ఖర్చు అవుతుంది అని డాక్టర్లు తెలిపారు. వారికి గంగలకుర్రు హైస్కూల్ లో 2006-2007 10%ష్ట్ర% బ్యాచ్ కు చెందిన మిత్రులు అందరూ కలిసి శుక్రవారం రూ.21000 ఆమెకు ఆర్థిక సహాయం అందజేశారు.

## చిత్రాడ తరలి వెళ్ళిన ఏడిద జన సైనికులు.



**మండపేట. పెన్ పవర్. మార్చి 14 :**జన సేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురం చిత్రాడ లో నిర్వహిస్తున్న బహిరంగ సభ కు మండపేట మండలం ఏడిద జన సైనికులు భారీగా తరలి వెళ్ళారు.మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆదేశాల మేరకు ఏడిద గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి రాజా ఆధ్వర్యంలో తరలి వెళ్లినట్లు వారు స్థానిక మీడియా కు తెలిపారు. ఏడిద,ఏడిద కొత్తూరు,ఏడిద సావరం గ్రామాలకు చెందిన సైనికులు పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని చిత్రాడ గ్రామంలో జరిగే ఆవిర్భావ సభకీ తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ నాయకులు చల్ల మణికంఠ,వాసంశెట్టి రమణ,మాధబోయిన ప్రసాద్,తుంపాల ఆధినారాయణ,పైడిమళ్ల సుధీర్,మళ్లీపూడి సురేష్,
నీలకంఠం సిద్దు,అనుకుల సతీష్ ,బోక్కు నాగగోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సిబ్బంది కొరత వల్ల పూర్తిస్థాయి సేవలందించలేకపోతున్నాం





**ఎస్.బి.ఐ ఎస్.యు.ఏ.సి జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్**

**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, మార్చి 14:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సిబ్బంది కొరత వల్ల ఖాతాదారులకు పూర్తిస్థాయి సేవలందించలేకపోతున్నామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ రాజమహేంద్రవరం మాడ్యూల్ తుని రీజియన్ రీజనల్ కమిటీ మీటింగ్ శుక్రవారం గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామ శివారు పరిణయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. తుని రీజియన్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బిఐ ఎస్ యూఏసి, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్, నేషనల్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ జనరల్ సెక్రటరీ, యునైటెడ్ ఫార్మ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ కన్వీనర్ కామ్రేడ్ ఎల్.చంద్రశేఖర్, గౌరవ అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ప్రెసిడెంట్ ఆర్.నరేంద్ర కుమార్ మరియు రాజమహేంద్రవరం మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ పేరి శాస్త్రి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.పాపారావు, ఏజిఎస్ కె.శ్రీనివాసరావు, ఎజిఎస్ జెఎస్ చంద్రశేఖర్, తుని రీజియన్ అధ్యక్షులు ఎల్.విజయబాబు హాజరయ్యారు. ముందుగా ఆదిత్య ఆసుపత్రి నుంచి ముఖ్య అతిథులను కామ్రేడ్స్ ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ తీన్మార్ డప్పులు, బాణాసంచా పేలుళ్ల మధ్య ఫంక్షన్ హాలుకు తీసుకువచ్చారు. జెండా వందనం చేసి పావురాలు ఎగురవేశారు. ఈ సమావేశంలో సభ్యుల సమస్యలు, ఇబ్బందులు బ్రాంచ్ లోకల్ సెక్రటరీల ద్వారా తెలుసుకున్నారు. మెంబర్లను ఉద్దేశిస్తూ యూనియన్ భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులో సిబ్బంది సరిపోక పూర్తిస్థాయిలో ఖాతాదారులకు సేవలందించలేకపోతున్నామన్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులపాటు బ్యాంకులు బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ బంద్ కు ఖాతాదారులు సహకరించాలని కోరారు. అనంతరం తుని రీజియన్ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న క్రొవ్విడి శ్రీనివాసరావు పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం మాడ్యూల్ బ్యాంకు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామంలో ఉన్న తాగునీటి సమస్య పరిష్కారం చేస్తాను



● ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్ లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు





**కొత్తపేట, పెన్ పవర్, మార్చి 14:**కొత్తపేట నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య లేకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటానని స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు తెలిపారు.నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో ఇంటింటికి త్రాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు.జల్ జీవన్ మిషన్ ద్వారా కొత్తపేట గ్రామం పనసలదొడ్డిలో 57.20 లక్షల రూపాయలతో పెదగూళ్లపాలెంలో 57.20 లక్షల రూపాయలతో ,మందపల్లి 66 లక్షల రూపాయలతో ఓ హెచ్ ఎస్ ఆర్ వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు.అదేవిధంగా ప్రతీ గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16న రంపచోడవరంలో ప్రత్యేక వైద్య శిబిరం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,మార్చి 14:**
ఈనెల 16న రంపచోడవరం శివారులోని గిరిజన సంచార వైద్యశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞానంద జి మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన వ్యాధులు, బిపి ,షుగర్ ,కంటి ,ముక్కు, దంత వైద్యం, చర్మవ్యాధులు, స్త్రీల వ్యాధులు, పిల్లల వ్యాధులు, కీళ్లు ,ఎముకలు సంబంధించిన వైద్యనిపుణులు హాజరవుతున్నారని ఏజెన్సీ ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ కోరారు. అవసరమైన వారికి నామమాత్రపు రుసుముతో ఈసీజీ, ఎక్రే ,రక్తపరీక్షలు, ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా హెూలీ వేడుకలు





**గంగవరం,పెన్ పవర్,మార్చి 14.**హెూలీ పర్వదినాన్ని మండల కేంద్రంలో చిన్నా,పెద్ద తేడా లేకుండా ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు .విద్యార్థులు హెూలీ పర్వదిన సందర్భంగా యువతి యువకులు పిల్లలు ఒకరికి ఒకరు రంగులను రాసుకుని ఆనందాన్ని ఆస్వాదించారు. వివిధ రకాల రంగులతో రంగు నీళ్లను తయారు చేసుకొని రంగు నీళ్ల పోసుకొని వారి ఆనందానికి అవధులు లేకుండా ఆనందంగా గడిపారు.విద్యార్థుల స్నేహానికి ఇది ఒక కనుల పండుగ.గ్రామంలోని మహిళలు కూడా ఒకరికి ఒకరు రంగులు రాసుకొని సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ పండుగ వలన ఒకరిపై ఒకరికి ఉన్న రాగద్వేషాలకు చోటు లేకుండా ప్రేమ,ఆత్మీయతలకు,స్నేహానికి గుర్తుగా హెూలీ పండుగ నిర్వహించుకున్నారు.

## ఘనంగా హెూలీ పర్వదినం





**కూనవరం,పెన్ పవర్,మార్చి 14.**హెూలీ పర్వదినాన్ని మండల కేంద్రంలో చిన్నా,పెద్ద తేడా లేకుండా ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు హెూలీ పర్వదిన సందర్భంగా మండల కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చి ఒకరికి ఒకరు రంగులను రాసుకుని ఆనందాన్ని ఆస్వాదించారు.చిన్నారులు మోదుగు పూలతో రంగును తయారు చేసుకొని రంగు నీళ్లు పోసుకొని వారి ఆనందానికి అవధులు లేవు.విద్యార్థుల స్నేహానికి ఇది ఒక కనుల పండుగ.గ్రామంలోని మహిళలు కూడా ఒకరికి ఒకరు రంగులు రాసుకొని సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ పండుగ వలన ఒకరిపై ఒకరికి ఉన్న రాగద్వేషాలకు చోటు లేకుండా ప్రేమ,ఆత్మీయతలకు,స్నేహానికి గుర్తుగా హెూలీ పండుగ.

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి.




**మండపేట. పెన్ పవర్. మార్చి 14:**పశ్చిమ గోదావరి జిల్లా లో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదం లో మండపేట రావుల పేట కు చెందిన ఒకే కుటుంబం లోని ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన తో మండపేట లో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.
తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. కుంచనపల్లి వద్ద జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఏలూరు వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న శాంత్రో కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో మండపేట రావులపేట కు చెందిన బొగిళ్ళ పాపారావు కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. పాపా రావు కుమార్డు బోగిళ్ళ వెంకట సత్య సురేన్, భార్య నవ్య అక్కడికక్కడే మృతి చెందగా, వారి కుమార్తె నాలుగేళ్ళ చిన్నారి వాసవి కృష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఉప్పులూరి శ్రీరమ్య పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి మండపేట వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.

బోగిళ్ళ యింట విషాదం...

ఉమ్మడి రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు దివంగత బోగిళ్ల విశ్వనాథం యింట తీవ్ర విషాదం నెలకొంది. విశ్వనాథం కుమార్డు బోగిళ్ల పాపారావు తనయుడు, కోడలు, మనవరాలు ఈ ప్రమాదంలో మృతి చెందారు. విశ్వనాధ అల్లుడు పాలచర్ల బాబ్జీ కుమార్తె ఉప్పలూరి రమ్య,అల్లుడు లు ఇటీవలే అమెరికా నుండి హైదారాబాద్ విచ్చేశారు. తన మేనత్త కుమార్తె ను తన కారు లో మండపేట తీసుకొని వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 14:**జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం జగ్గంపేట గండేపల్లి మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గండేపల్లి గ్రామంలో ఆవిర్భావ సభ కోఆర్డినేటర్లు అక్కల గాంధీ, శ్యాం సుధాకర్, జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాఫీగా సాగిన సర్వసభ్య సమావేశం...





● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ అనంత బాబు...

**దేవీపట్నం,పెన్ పవర్,మార్చ్14:** మండలంలో ఇందుకూరు పేట స్థానిక స్త్రీ శక్తి భవన కార్యాలయంలో దేవీపట్నం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కుంజ మురళి,ఎంపిడిఓ డి.ఎన్.రత్నకుమారి అధ్యక్షతన విజయవంతంగా ముగిసింది. ఈ సభకు మండల అధికారులు ప్రజాప్రతినిధులతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాసనమండలి సభ్యులు అనంత ఉదయభాస్కర్ హాజరయ్యారు. ఈ సభలో స్థానిక ప్రజా ప్రతినిధుల కొన్ని సమస్యలను ప్రస్తావించడంతో అధికారుల సమాధానంతో విజయవంతంగా సభ ముగిసింది. అనంతరం శాసనమండలి సభ్యులు అనంత ఉదయభాస్కర్ మాట్లాడుతూ మండలంలో జరుగు ప్రతి పనులకు సర్పంచ్ తీర్మానం తప్పనిసరిగా ఉండాలి అని అనుమతి ఆమోదం పొందిన తర్వాతే పనులు మొదలు పెట్టాలని అదేవిధంగా ఈ సభలో తీర్మానించిన సమస్యలకు వచ్చే సర్వసభ్య సమావేశానికి సమస్య పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా వచ్చేది వేసవికాలం కాబట్టి డ్రింకింగ్ వాటర్ విషయమై గ్రామాల్లో ప్రజలకు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలపరంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎస్ఐ కే.షరీఫ్ ఇతర పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుంజము మురళి, ఎంపీడీవో డి.ఎన్. రత్నకుమారి, జడ్పిటిసి శిరసము సత్యవేణి, వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ, ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, ఇందుకూరుపేట సర్పంచ్ కారం కృష్ణ బాబు, కోసు లక్ష్మణ దొర ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉమ్మడి తెలుగు రాష్ట్రాలో సేవామూర్తుల అవార్డులు





**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 14:**ఇంతింతై,, వటుడింతై అన్నట్లుగా చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో సాధారణ కార్యకర్తగా పార్టీలో చేరిన ఆయన కొత్తపేట నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాసరావు అండదండలతో అనతికాలంలోనే జిల్లాలోనే ప్రధాన నాయకుడిగా ప్రాచుర్యం పొందారు. దేశానికి వెన్నుముకగా భాసిల్లుతున్న అన్నదాతలకు సేవ చేసేందుకు వీలుగా సాగునీటి సంఘం అధ్యక్షుడు బాధ్యతలు తీసుకుని సమర్ధవంతంగా నిర్వహిస్తూ విమర్శకుల ప్రశంసలను పొందారు. పంటకాలువలకు వన్నె తెచ్చి శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు అందించి రైతు భాంధవుడిగా ప్రఖ్యాతి గాంచారు. అటువంటి గారపాటి కుటుంబసభ్యుల సేవలను గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కళారంగ సంస్థ యువ ఆర్ట్స్ థియేటర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అత్యుత్తమ సేవలను అందించిన ఆదర్శ దంపతులకు పలు అవార్డులను ప్రకటించింది. అందులో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలోని పెదపళ్లకు చెందిన గారపాటి శ్రీనివాసరావు, పద్మజ దంపతులను ప్రతిష్టాత్మకమైన స్త్రీశక్తి, సేవామూర్తుల విభాగంలో అవార్డుకు ఎంపిక చేసింది. అవార్డును స్వీకరించిన విధానం. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న ఆదర్శ దంపతుల అవార్డును తెలంగాణ రాష్ట్రంలోని అతిరథ మహారథుల మధ్య గారపాటి దంపతులు స్వీకరించారు. హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలోనున్న త్యాగరాయ గానసభలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈఅవార్డుల ప్రధానోత్సవం జరిగింది. తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభాపతి ఎస్.మధుసూదనాచారి, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షురాలు వెన్నెల గద్దర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎం.వెంకటేశ్వరి, ప్రముఖ నేపథ్య గాయని మధుప్రియ చేతుల మీదుగా గారపాటి దంపతులు ఉత్తమ ఆదర్శ దంపతుల అవార్డును స్వీకరించారు. తన సేవా,సామాజిక దృక్పధాన్ని గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన యువ ఆర్ట్స్ థియేటర్స్‌కు గారపాటి కృతజ్ఞతలు తెలియజేశారు, భవిష్యత్‌లో రెట్టించిన ఉత్సాహంతో మరిన్ని సేవా, సామాజిక కార్యక్రమాలు చేపడతానని భరోసాను ఇచ్చారు. నా జీవన గమనానికి దిక్సూచి అయిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాసరావుకు జీవితాంతం రుణపడి ఉంటానని సభికుల కరతాళధ్వనుల మధ్య ఉద్ఘాటించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పెద్దపల్లలో విలేకరులకు వివరాలు వెల్లడించారు.

## నూకాంబికా అమ్మవారి పంచలోహ ఉత్సవమూర్తి రూపకల్పన



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 14:**చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి పంచలోహ ఉత్సవమూర్తిని మండపేటకు చెందిన శ్రీరామకృష్ణ బ్రాస్ అండ్ సిల్వర్ వర్క్స్ అధినేత ప్రముఖ శిల్పి వాసా శ్రీనివాస్ రూపొందించారు. సుమారు 35కిలోల పంచలోహాలతో, తన సొంత ఖర్చులు రూ. 1.25లక్షలతో రూపొందించిన ఈ ఉత్సవమూర్తిని వాసా శ్రీనివాస్, లక్ష్మీపార్వతి దంపతులు శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించనున్నట్లు తెలిపారు. అమ్మవారి విగ్రహ రూపకల్పన కోసం 30రోజులు పట్టిందని ఆయన అన్నారు. లంగోజు రఘుబాబు, అల్లం ఏడుకొండలు, గణేష్, వేగుళ్ల శ్రీనివాస్ తదితరులు ఈ విగ్రహ రూపకల్పనకు ప్రోత్సహించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు ప్రముఖ ఆలయాల్లో పంచలోహ మూర్తుల రూపకల్పన చెయ్యడంతో పాటు, ప్రఖ్యాత అయోధ్య రామాలయంలో పాతిక కేజీల బాలరాముడి పంచలోహ మూర్తిని గత కార్తిక మాసంలో సమర్పించిన ఘనత శ్రీనివాస్ కు ఉంది.

## సారా బట్టీపై దాడి , 55 లీటర్ల సారా స్వాధీనం



**గోకవరం పెన్ పవర్ మార్చి 14 :** గ్రామశివారు గంగాలమ్మ గుడి సమీపంలోని పామ్‌ఆయిల్ తోటలో సారా కాస్తున్నారన్న సమాచారంతో శు క్రవారం సిబ్బందితో దాడి చేసి 55 లీటర్ల సారా పట్టుకుని, 500 లీటర్ల సారా ఊటను ద్వంసం చేసినట్లు ఎస్సై విఎన్వీ పవన్ కుమార్ తెలిపారు. ఈ దాడిలో ముద్దాయి పోలీసువారి రాకను గమనించి పామ్‌ఆయిల్ తోటలో నుండి పరారీ అయ్యాడని, ముద్దాయి గోకవరం గ్రామానికి చెందిన గుర్రాల శివ అలియాస్ సంగుల శివగా గుర్తించినట్లు, త్వరలోనే ముద్దాయిని అరెస్టు చేసి, రిమాండ్ కి తరలిస్తామని ఎస్సై తెలిపారు.

## నేడు చింతపల్లి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ ఏర్పాటు

**ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు :-**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 14:-** చింతపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తీర్థ ఉత్సవాలకు ఏప్రిల్ 24 25 26 27 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ చైర్మన్ పాడేరు శాసనసభ్యులు తెలిపారు ఉత్సవ కమిటీ సంబంధించి ఈరోజు 15వ తేదీ శనివారం మధ్యాహ్నం 11 గంటల కు ముత్యాలమ్మ ఆలయంలో సమావేశం నిర్వహించి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు చింతపల్లి గ్రామ పెద్దలు, అన్ని వర్గాల నాయకులు ఉద్యోగ సంఘాలు వర్తక సంఘం, మోటార్ యూనియన్, కార్మిక సంఘం అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు, అమ్మవారి తీర్థ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు

## సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు





**కొత్తపేట, పెన్ పవర్ ,మార్చి 14:**కొత్తపేట మండలం మందపల్లిలో వేంచేసియున్న శ్రీ శనేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసే భక్తులకు ఎట్టకేలకు మరుగుదొడ్లు వికట్లు తీరనున్నాయి. వారి సౌకర్యార్థం స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలో దూకుడు పెంచి 24 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సామాజిక మరగుదొడ్లకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎనిమిది యూనిట్ల మరుగుదొడ్లను నిర్మించి త్వరలోనే భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లుఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బెడిసి కొట్టిన బ్లాక్ మెయిలింగ్.

- అసలుకే ఎసరు.
- బెదిరిద్దామని స్టేషన్ కి తీసుకువచ్చి.
- ఆపై వారి పైనే కేసు నమోదు.
- పోలీస్ వారిని అభినందిస్తున్న ప్రజలు.



మండపేట. పెన్ పవర్.మార్చి 14:ఓ డ్రైవర్ ను బెదిరించి బ్లాక్ మెయిల్ చేయాలని చూశారు. వారి వ్యూహం ఫలించక పోగా అసలుకే మోసం వచ్చి స్టేషన్ కు తీసుకువచ్చిన వారిపైనే కేసు నమోదు అయింది. ఈ ఘటనకు సంబంధించి మండపేట టౌన్ పోలీసు లు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. రాయవరం మండలం మహేంద్రవాడ కు చెందిన చంద్రమళ్ల రవీంద్ర కోళ్ల పెంట వ్యర్థాలు తీసుకుని వ్యాన్ లో వెళుతుండగా మండపేట ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా జర్నలిస్ట్ లము అని చెప్పుకుంటున్న పెనుముచ్చి బాబూ సుకుమార్, పెంకె వంశీ లు వీరి వ్యాన్ ను ఆపారు. అనంతరం డ్రైవర్ ను రికార్డు తీసుకురావాలని ఆదేశించారు. దీంతో అతను మీరు పోలీస్ లు కాదు కదా మీకెందుకు చూపించాలి అని ప్రశ్నిస్తే మేము విలేఖరులం. మాకు హక్కు వుంది అని దబాయించారు. ఇలా తీసుకువెళ్ళడానికి పర్మిషన్ వుందా అని ప్రశ్నించారు. వ్యాన్ ను వదిలేయాలి అంటే 10 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు అతను ససేమిరా ఒప్పుకోకపోవడంతో అయితే స్టేషన్ కు పద అంటూ వ్యాన్ ను మండపేట టౌన్ పోలీసు స్టేషన్ కు తరలించారు. స్టేషన్ కు వచ్చాక డ్రైవర్ జరిగింది అంతా సీఐ కు పిర్యాదు చేసారు. దీంతో అసలు వ్యాన్ మీరెందుకు ఆపారు అని సుకుమార్ నీ ప్రశ్నిస్తే అతను నీళ్లు నమిలాడు. దీంతో డ్రైవర్ రవీంద్ర పిర్యాదు మేరకు సుకుమార్, వంశీ లపై సీఐ కేసు నమోదు చేశారు.

ఇటీవల అక్రమ సంపాదనకు కొందరు మీడియాను ఎంచుకోవడం బాధాకరమనే చెప్పాలి. చట్టాలు పట్ల కనీస అవగాహన లేకపోయినా మీడియా లోకి వచ్చి దందాలు మొదలెడుతున్నారు. సుకుమార్, వంశీ లు ఇటీవలే మీడియా పేరు చెప్పుకుని సమాజంలోకి వచ్చారు. వస్తూనే తమ అసలు రంగు బయట పెట్టీ దందాలకు తెరలేపారు. ఇటీవల మండపేట బైపాస్ రోడ్డు లోనూ మరో విలేకరితో కలిసి పిడిఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటో లను ఆపి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఇంతకు ముందే ఆరోపణలు వినిపించాయి. అయితే ఇన్నాళ్లకు వారి పాపం పండింది. జర్నలిస్ట్ లకు వాహనాలను ఆపే అధికారం వుండదు. కేవలం పోలీస్ వారికి పిర్యాదు చేసి వారి ద్వారా మాత్రమే చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ఇవేమీ తెలియని సదరు సుకుమార్ డ్రైవర్ ను స్టేషన్ కి తీసుకువచ్చి తాను తీసుకున్న గోతిలో తనే ఇరుకున్నాడు. ఇలాంటి బ్లాక్ మెయిలర్ లకు బుద్ధి వచ్చేలా కేసు నమోదు చేసి మంచి పని చేశారంటూ పలువురు సీఐ సురేష్ కు అభినందనలు తెలియజేస్తున్నారు.

## రెండు ద్విచక్రాలు ఢీ ఒకరు మృతి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మార్చి 14:**ఎదురెదురుగా రెండు ద్విచక్రాలు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలం తిరుమల కుంట గ్రామంలో రెండు ద్విచక్రాల ఢీకొని ఆంధ్ర రాష్ట్రానికి చెందిన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం టి గంగన్నగూడెం గ్రామానికి చెందిన కొరస సత్తిబాబు(35) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు పాలయ్యారు .తెలంగాణ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించిబీ కేసు నమోదు చేశారు .

## త్రాగు నీటి ఎద్దడి నివారించడంలో అధికారులు విఫలం.



**డుంబ్రిగుడ:పెన్ పవర్ మార్చి 14:-** గసభ పంచాయతీ జోడిగూడ గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం మండల నాయకుడు పి సురేష్ కుమార్ విమర్శించారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం ఆ గ్రామంలో సిపిఎం నాయకులు సందర్శించి పరిశీలించారు. బోర్ వెల్ పరిశీలించిన సిపిఎం నాయకులు మాట్లాడుతూ-మండలంలోని అనేక గ్రామాల్లో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, గ్రావిటీ పథకాలు, బోర్ వెల్ మరమ్మత్తుకు గురైందని చెప్పారు. వేసవి కాలం సమీపిస్తున్న మండల అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో త్రాగు నీరు అందక గిరిజనులు అల్లాడుతున్నారన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ మంత్రి ఇటీవల కాలంలో గిరిజన గ్రామాల్లో పర్యటన చేసి నీటి కష్టాలు లేకుండా నివారిస్తామనీ చెప్పిన ఆచరణలో కనబడకపోవడం దారుణమన్నారు. బోర్ వెల్ మరమ్మత్తుకు మండల పరిషత్ నిధులు ఉన్నప్పటికీ మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా కరమన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా వేసిన బోర్లు మూలన పడ్డాయని చెప్పారు. ఈ విషయంపై మండల అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని గ్రామంలో నీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్స్ పి సత్యనారాయణ,గోపాల్, కొర్రా. భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు



**హుకుంపేట పెన్ పవర్ మార్చి14.** మండలంలోని మాసాడ వద్ద తడిగిరికి పంచాయతీ చెందిన బోడరాయి. గ్రామంకు చెందిన ముగ్గురు. యువకులు హుకుంపేట నుంచి అరకు. వైపు వెళుతుండగా. ఎదురుగా వస్తున్న రోడ్డు రౌలర్ ను. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు బలంగా డీ కొన్నారు. గెమ్మెలి బన్నీ మృతి చెందగా అప్పలరాజు.మరియు కొర్ర ప్రసాద్ రావు లకు తీవ్ర గాయాలయ్యాయి.

సంఘటన స్థలంలో ఉన్నవారు 108. కు సమాచారం ఇవ్వగా సకాలంలో చేరిన 108 ఈఎంటి దుర్గారావు పైలెట్ నరేష్ క్షతగాత్రులను పాడేరు జిల్లా వైద్య శాలకు తరలించారు.

# ప్రజా ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

**నాసిరకం మందులు అరికట్టాలని నల్లబజారు మందులు అమ్మకాలు ఆపాలి**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 14 :**
ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు రేపు ఎల్లుండి రెండు రోజులు జరిగే సందర్భంగా జగదంబ సి.ఐ.టి.యు.ఆఫీసులో రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి యూ.ఎస్. రవికుమార్ మాట్లాడు తూ ఈ మహాసభలు ముఖ్య ఉద్దేశం ప్రజా ఆ రోగ్యం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో మొద లవుతుందని రోగి అనారోగ్యంతో బాధపడు తుంటే ప్రభుత్వం ఆదుకోవటం బదులు వారు కొనుక్కున్న మందులపైన కూడా పనులు వేసి దాని మంచి లబ్ది పొందే విధానం అత్యంత హేయమైనదని అలాగే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 5% ఆరోగ్యం కోసం ఖర్చు చేయాలని నకిలీ నాసిరకం మందులు అరికట్టాలని నల్లబచారుల మందులు అమ్మకాలు ఆపాలని ఆన్లైన్ మెడిసిన్ అమ్మకాలు ఆపాలని ప్రభుత్వరంగ సంస్థలను పునరుదించి నాణ్యమైన మందులు ప్రజలకు అందించవలసిన బాధ్యత ప్రభుత్వం దని తెలియజేశారు దీంతో పాటు మెడికల్ రిప్రజెంటేషన్ సంబంధించిన ఉద్యోగ భద్రత పై ఉన్న చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని నిర్దిష్టమైన పని పద్ధతులని అవలంబించాలని మెడికల్ రిప్రజెంటేటివ్స్ అందరికి హైలీ స్కిల్ కేటగిరిగా గుర్తించాలని మెడికల్ రిప్రజెంట్ తో పాటు సేల్స్ రిప్రజెంటేర్స్ కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ రెండు రోజుల మహాసభలో అవలంబించ వలసిన పద్ధతులను వివరించారు రాష్ట్ర కార్య దర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రభుత్వం ఈ డిమాండ్లను ఆమోదించకపోతే పెద్ద మొత్తంలో ఉద్యమాలు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పివి సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు సంజయ్ కుమార్ సేల్స్ రిప్రజెండెడ్ యూనియన్ నాయకులు కళాధర్ పాల్గొన్నారు

# ఘనంగా ముగిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు.





**-భారీగా హాజరై స్వామివారిని దర్శించుకున్న భక్తులు..**

**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి 1:** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణ ఉత్సవాలు శుక్రవారంతో ఎంతో ఘనంగా ముగిసాయి. ఈనెల 9 నుండి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక కళ్యాణ ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ముగిసాయి. ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ ఉత్సవాలకు గ్రామస్తులు, భక్తులు, యాజమానులు, ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలతో నిర్వహించిన కళ్యాణోత్సవాలు కన్నుల పండుగ నిర్వహించారు. ఆఖరి రోజు స్వామివారికి, ఆలయ అర్చకులు గోవర్ధనం శ్రీధర్ ఆచార్యులు, గోవర్ధనం చైతన్య ఆచార్యులు వేద మంత్రాలతో శుక్రవారం ఉదయం అర్చన, విశ్వక్సేన ఆరాధన, పుణ్య హవాసం, స్వామివారికి స్నపన, మహా పూర్ణాహుతి చక్ర స్నానం, ధ్వజ అవరోహణం, దీక్షా విసర్జన బలిహరణ, నీరాజనం మంత్రపుష్పములు,తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకంగా అధ్యక్షుడు పెంటకోట నాగబాబు, సత్యవేణి దంపతులు పీటలపై కూర్చుని హెూమం నిర్వహించారు. సాయంత్రం అర్చన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యహవాసం, మహాదాశీర్వాచనం, స్వామివారికి విశేషంగా 12 రకాల అర్చనలు, 12 ప్రదక్షణలు, 12 నివేదనలతో ద్వాదశ ప్రదక్షణలు,తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి, చిల్లంగి,జగపతినగరం గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు మాట్లాడుతూ కలియుగ దైవం



శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు, భక్తులకు, కిర్లంపూడి,చిల్లంగి, జగపతినగరం గ్రామాల పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మద్యం మత్తులో ట్రాక్టర్ డ్రైవర్ హల్ చల్





**-నలుగురికి తీవ్రగాయాలు**

**-గొల్లపాలెం పీఎస్‌లో కేసు నమోదు**

**కాజులూరు,పెన్‌పవర్,మార్చి14ః**మండల పరిధిలోని శలపాక గ్రామ శివారు దేగలపేట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఓ ట్రాక్టర్ డ్రైవర్ మద్యం మత్తులో నలుగురు వ్యక్తులను ట్రాక్టర్‌తో ఢీ కొట్టి గ్రామంలో హల్ చల్ చేశాడు. అడ్డువచ్చిన వారినే కాకుండా తన తల్లిని కూడా ట్రాక్టర్‌తో గుద్ది గాయాలుపాలు చేశాడు. గాయాలు పాలైన వ్యక్తులను స్థానికులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం గాయాలుపాలైన బాధితుడు కరెడ్ల శ్రీరామ్ గొల్లపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా ,గొల్లపాలెం పోలీసులు కేసు నమోదు చేసి ,జరిగిన ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్ కుమార్ మీడియాకు తెలిపారు. ఇదిలా ఉంటే స్థానికులు, గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేగల పేట గ్రామానికి చెందిన దేగల సత్యనారాయణ (బాబి) మధ్యాహ్న సమయంలో మద్యం సేవించి భోజనానికి ఇంటికి వచ్చిన సమయంలో వారి వీధిలో కరెడ్ల సత్తిబాబు, కరెడ్ల శ్రీరాంలు మోటర్ బైక్‌లు అడ్డంగా ఉండటంతో వాటిని గుద్దుకుంటూ పోయినట్లు తెలిపారు. దీంతో వారు ఘర్షణకు దిగడంతో అడ్డువచ్చిన వారిని గుద్దుకుంటూ పోవడంతో పలువురికి గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. అంతే కాక దేగల బాబి తల్లికూడా అడ్డు వెళ్తే ఆమెను కూడా గుద్దుకుపోయినట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు కట్టడం జరిగిందని పోలీసులు తెలియజేశారు.

# 16న శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్ ఆల్బమ్ విడుదల

**పోస్టర్ ఆవిష్కరించిన మనుజ్యోతి ఆశ్రమం ప్రతినిధులు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 14.** :మనుజ్యోతి ఆశ్రమం వారి "ఓంకార్ స్వరూప్ శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్" హిందీ ఆడియో ఆల్బమ్ మార్చి 16న తేదీన ఆదివారం గురుజాడ కళాక్షేత్రంలో విడుదల చేయనున్నట్లు మనుజ్యోతి ప్రతినిధి నరవ ప్రకాష్ రావు తెలిపారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావే శంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను, ఇన్విటేషన్ ను ఆశ్రమ నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రతినిధులు ఎస్ఎన్ ప్రసాద్,అప్పారావు లు మీడియాతో మాట్లాడారు. 75 ఏళ్లుగా ఒకే దేవుడు ఒకే దేశ ము, ఒకే కుటుంబం సిద్ధాంతమును ఆచరిస్తూ మనుజ్యోతి ఆశ్రమం ప్రపంచమంతట దేశీయ సమైక్యత సమావేశాలు నిర్వహించిందని ఈ సందర్భంగా తెలిపారు. దీనిలో భాగంగానే వి శాఖ గురజాడ కళాక్షేత్రంలో ఆడియో ఆల్బ మ్ విడుదలను ఏర్పాటు చేశామన్నారు. దేవాశీర్ లారి ప్రొడక్షన్ వారి "ఓంకార్ స్వరూప్ శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్ " అను హిందీ ఆధ్యా త్మిక పాటల ఆల్బమ్ విడుదల కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక పాటలు భగవంతుని గురించి జ్ఞానమును తెలుసుకొనుటకు, నేటి నవీన సముదాయమునకు ఉపయోగకరంగా ఉంటుం దని వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సి టీ ప్రొఫె సర్ వి బాల మోహన్ దాస్ అధ్యక్షతన జరగను న్న ఈ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా డాక్టర్ గజల్ శ్రీనివాస్, రిటైర్డ్ డిజిపి సిక్కిం అత్తిలి సుధాకర్, శివానంద ఆశ్రమ స్వామి విష్ణు దేవానంద సరస్వతి, మధ్యప్రదేశ్ కు చెందిన కెప్టెన్ శ్యాంసుందర్ త్రిపాఠి, తదితర ప్రముఖు లు హాజరవుతారని వెల్లడించారు. ఆశ్రమ అధ్య క్షులు ఉపాజ్ నవరాజ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆశ్రమ ప్రతినిధులు దేవ ఇంద్రన్, జయప్రకాష్ బాలచందర్, పైడ్రాజు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి గుండె చప్పుడు మన్యం ధీరుడు

- విశాఖలోనూ రవీంద్ర భారతి తరహా కళా వేదిక
- సాగరతీరం సినిమా షూటింగ్ లకు గమ్య స్థానం
- భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి ,పెన్ పవర్, మార్చి 14.** :కళాకారుల కోసం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి వంటి కళా వేదికను విశాఖలో అందుబాటులోకి తీసుకువ స్తానని భీమిలి ఎమ్మెల్యే గం టా శ్రీనివాసరావు ప్రకటించారు. మన్యం ధీరు డు సినిమా ఓటీటీ రిలీజ్ సందర్భంగా డాబాగా ర్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగి న అభినందన సభలో ఆయన మాట్లాడారు. సినిమా షూటింగ్ లకు విశాఖ అన్ని విధాలుగా అనుకూలమని, బాల చందర్, రాఘవేంద్రరావు వంటి అగ్ర దర్శకులకు ఈ ప్రాంతంలో షూటింగ్ హిట్ సెంటిమెంటని పేర్కొన్నారు. మంచి నటీ నటులను తయారు చేసేందుకు విశాఖలో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ అవస రమని చెప్పారు. సినీ పరిశ్రమతో ఎప్పుడూ తాను దగ్గరగా ఉంటానని, మెగా స్టార్ చిరంజీవి కుటుంబంతో సాన్నిహిత్యం ఉందన్నారు. దేశం గర్వించదగ్గ స్వాతంత్ర్య సమర యోధుడు అ ల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర ఆధారం గా ఆర్.వి.వి. సత్యనారాయణ నటించి, నిర్మించిన మన్యం ధీరుడు సినిమా ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారందరికీ అమెజాన్ ఓటీటీ అందుబా టులోకి రావడం ఆనందించదగిన విషయమని తెలిపారు. అనుకున్న బడ్జెట్ లో క్వాలిటీతో రాజీ పడకుండా ఈ సినిమాను తెరకెక్కించిన సత్యనారాయణ గాయకుడిగా రాణించాడని ప్రశంసించారు. తెలుగువారి గుండె చప్పుడు అల్లూరి సీతారామరాజు భీమిలి నియోజకవర్గం లోని పాంద్రంగి లో జన్మించడం విశాఖ ప్రజలకు గర్వకారణమన్నారు. హీరో సత్యనారాయణ మాట్లాడుతూ 60 ఏళ్ల వయసులోనూ అల్లూరి పాత్రకు తగ్గట్టు గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం నే ర్చుకున్నానని, ప్రతి పాత్ర వాస్తవానికి దగ్గరగా ఉండేలా జాగ్రత్త పడ్డామని తెలిపారు. సెంచూరి యన్ యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.ఎస్.ఎన్. రాజు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి.రమణ మూర్తి, యాదా కృష్ణ, ఆదినారాయణ, దాడి సత్యన్నారాయణ, జి.ఎల్.ఎన్. రాజు, రంగారా వు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుకు స్వంత గనులు కేటాయించాలి







- కాంట్రాక్టు కార్మికుల తొలగింపు,నాయకులపై నిర్బంధం ఆపాలి: జెఎసి డిమాండ్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 14:** విశాఖ ఉక్కుకు స్వంతగనులు కేటాయించి,పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాలని, కాంట్రాక్టు కార్మికుల తొలగింపులు,పర్మినెంట్ యూనియన్ నాయకులపై అక్రమ షోకాజ్ నోటీసులు రద్దు చేయాలని విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఎసి డిమాండ్ చేసింది.శుక్రవారం జెఎసి ఆధ్వర్యంలో జివియంసి గాంధీ విగ్రహం నుండి ఆర్టీసి కాంప్లెక్స్ గురజాడ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన,కూడలిలో మానవహారం కార్యక్రమం జరిగింది.అనంతరం సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కెఎస్‌వి కుమార్ అధ్యక్షతన సభ జరిగింది.

సభలో జెఎసి ఛైర్మన్ ఎం. జగ్గునాయుడు,ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ,ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నాగభూషణం,సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్. కనకారావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం విశాఖ ఉక్కు కార్మికులు గాజువాకలో నేడు తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం పోలీసుల ద్వారా అడ్డుకోవడాన్ని,స్టీల్‌ప్లాంటు నేతల పై నిర్బంధ చర్యలను జెఎసి తరపున తీవ్రంగా ఖండిరచారు. వైసిపి ప్రభుత్వ నిర్బంధ కాండను వ్యతిరేకించిన కూటమినేతలు%-% అధికారం చేపట్టాక అవే నిర్బంధ చర్యలకు పూనుకోవడం అమానుషమన్నారు. ఈ చర్యలను వెంటనే విడనాడాలని డిమాండ్ చేసారు. విశాఖ ఉక్కు అభివృద్ధికై 11440కోట్లు ఆర్థిక ప్యాకేజీ ప్రకటించామని, ప్లాంటును లాభాల బాట పట్టించడమే మా ధ్యేయమని కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర కూటమినేతలు ప్రకటించారు. ప్యాకేజీతోనే ప్లాంటు ప్రైవేటీకరణ సమస్యను పరిష్కారం చేసేసినట్లు ప్రజలను నమ్మింపజూసారు. ఈ ప్రకటనలకు ఆచరణ పూర్తి విరుద్ధంగా వుంది.ప్రకటించిన ప్యాకేజీలో సంస్థ ఉత్పత్తికి, ముడిసరుకుకు,కార్మికుల జీతాలకు నిధులు ఖర్చుచేయడం లేదు.పాత బ్యాంకు బకాయిలు తీరుస్తున్నారు.కార్మికులకు 210శాతం జీతాలు చెల్లించలేదు.పూర్తిస్థాయి ఉత్పత్తి జరగాలంటే సుమారు 40వేల మంది పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికులు అవసరం. కానీ నేడు 5వేల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయడంలేదు. 1100మంది పర్మినెంటు కార్మికులను విఆర్ఎస్ పేరుతో బయటకు పంపుతున్నారు. 3నెలలకు1400మంది చొప్పున ఈ యేడాది 5600మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడానికి సిద్ధపడ్డారు.ఇప్పటికే సుమారు 960మందిని రకరకాల పేర్లతో తొలగించారు. వేలమంది కార్మికులను తొలగిస్తే సంస్థ పూర్తిస్థాయి ఉత్పత్తి ఎలా సాధ్యమని జెఎసి నేతలు ప్రశ్నించారు.ఉత్పత్తి కారకులైన పర్మినెంటు కార్మికులకు 210శాతం జీతాలు చెల్లించకుండా,కాంట్రాక్టు కార్మికులకు పూర్తిస్థాయి జీతాలివ్వకుండా వీరిని ఆర్థికంగా దెబ్బతీయడం దుర్మార్గమన్నారు.కార్మికులు వారంతట వారే ఉద్యోగం వదిలి వెళ్లిపోయేలా చేయడం, కార్మికుల సంఖ్యను భారీగా తగ్గించడం, సంస్థకు అప్పులు లేకుండా చేసి ప్రైవేటుకు కట్టబెట్టాలనే కుట్రలు కేంద్రం చేస్తున్నట్లు ఈ పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఈ కుట్రలను ఐక్యంగా ప్రతిఘటించాలని కార్మికులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. విఆర్ఎస్, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, కార్మికుల కరెంటు ఛార్జీలు పెంపు వంటి సమస్యలపై మాట్లాడటం ప్రభుత్వ, యాజమాన్య వ్యతిరేక చర్యగా వర్ణించి యూనియన్ నాయకులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం కార్మిక చట్టాలను, హక్కులను కాలరాయడమేనన్నారు. యూనియన్లను లేకుండా చేసి, పోరాటాన్ని బలహీనపరచి ప్లాంటును ప్రైవేటుకు కట్టబెట్టేందుకు ఈ చర్యలని దుయ్యబట్టారు.ఈఅక్రమ నోటీసులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. సంస్థకోసం తమ భూములను,ఆస్తులను గ్యాం చేసిన త్యాగం చేసిన నిర్వాశితులు నేటికీ 8500మంది ఉద్యోగాలు రాక అనేక అవస్థలు పడుతున్నారని వీరికి వెంటనే పర్మినెంటు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు.కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టేలా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేసారు.



సభలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జె అచ్యుతరావు, ఎఐసిసిటియు జిల్లా కార్యదర్శి వాసుదేవరావు, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.తిరుపతిరావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బి.పద్మ, మహిళాసమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం.ఎ బేగం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యు.ఎస్.ఎన్.రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జె నాయుడు, కెవిపిఎస్ జిల్లా నాయకులు వై.రాజు, డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు జి.రాంబాబు, ఐఎన్‌టియుసి నాయకులు కె.తాతబాబు, పెన్సనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె. సుధాకర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం. చంటి, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కె. సత్యనారాయణ తదితరులు ప్రసంగిస్తూ రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం, కేంద్ర బిజెపి ప్రభుత్వ కుట్రలను నిలువరించి స్టీల్‌ప్లాంటుకు స్వంతగనులు సాధన, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంలో నడిపించి, లాభాలబాట పట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సిఐటియు జిల్లా నాయకులు పి.మణి, బి.జగన్, వి. క్రిష్ణారావు, పి.పైడిరాజు, ఎం.సుబ్బారావు, వురుకూటి రాజు, బి.వెంకటరావు, ఎఐటియుసి నాయకులు ఎస్.కె. రెహమాన్, చంద్రశేఖర్, కె.సత్యనారాయణ, జిల్లా మహిళా సంఘాల నేతలు,బి.ఈశ్వరమ్మ, బి.రమణి, బి.భారతి, పుష్ప, దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభకు జన సందోహంగా తరలివెళ్లిన జనసైనికులు.....



**నాతవరం పెన్ పవర్ (మార్చి 14):** పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభకు నర్సీపట్నం నియోజకవర్గ నుంచి ఆ పార్టీ సమన్వయకర్త, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర నేతృత్వంలో జన సైనికులు భారీ ఎత్తున తరలి వెళ్లారు.అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం తాండవ జంక్షన్ నుంచి వందలాది వాహనాలపై భారీ ఎత్తున తరలి వెళ్లారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో జన సైనికులు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు ఓడి చక్రవర్తి, గొలుగొండ మండల అధ్యక్షులు గడ్డం దొరబాబు, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మాకవరపాలెం అధ్యక్షులు సేనపతి శేషు, పార్టీ సీనియర్ నాయకులు రేగుపల్ల శివ, ప్రగడ కృష్ణబాబు, సాలాదుల కృష్ణ బాబు, పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ కన్వీనర్ కోన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ ని కలిసిన మాజీ ఏఎంసీ చైర్మన్

- ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి
- జల్లి సుధాకర్, హోలియా రాణి



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 14 :-**వైఎస్ఆర్సిపి పార్టీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ గా నియమితులు అయినా కురసాల కన్నబాబు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని రాష్ట్ర ఎస్ టి సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ అన్నారు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాకినాడలోని ఆయన స్వగృహంలో కన్నబాబు ను కలిసామని పుష్పగుచ్ఛమించి శాలువాతో సత్కరించామని తదనంతరం పార్టీ విషయాలపై మాట్లాడడం జరిగిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని ఎండ కట్టాల్సి ఉందని వాళ్ళు ఇచ్చిన వాగ్దానాలు ఏమీ జరగటం లేదని మీరంతా. జిల్లా అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో బాగా పని చేయాలని కన్నబాబు తెలిపారని ఆయన అన్నారు కార్యకర్తలకు నాయకులకు తగిన గుర్తింపు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తను వచ్చి ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసి వైయస్సార్సీపీ శ్రేణులకు నూతన ఉత్తేజాన్ని కలగ చేస్తామని ఆయన వివరించారు ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిగా కుటుంబ ప్రభుత్వం తుంగలో తొక్కింది కాబట్టి వచ్చే గవర్నమెంట్ మనదే అవుతుందని కార్యకర్తలకు ద్వితీయ శ్రేణి నాయకత్వానికి పూర్తి న్యాయం జరుగుతుందని ఆయన సుధాకర్ కి హామీ ఇచ్చారు అని అన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జల్లి హోలియా రాణి చింతపల్లి మాజీ ఎంపీపీ వంతల బాబురావు పార్టీ సీనియర్ యువజన నాయకుడు కే సుందర్ పాల్గొన్నారు

## ఇప్పటికీ ఎయిర్టెల్ నెట్వర్క్- తిరగతా ఉంది

- పేపర్లో వేస్తే మాకేంటి
- మీ లెక్క మీకైతే, మా లెక్క మాది. అంటూ ధీమా వ్యక్తం చేస్తున్న సిబ్బంది.
- వేరే నెట్వర్క్ తో కుమ్మక్కై నెట్వర్క్ ఇంజనీర్స్ ఇలా చేస్తున్నారంటూ గ్రామాల్లో వినికడి.
- పోర్టింగ్ దిశగా మారనున్న ప్రజలు.





**సంతబొమ్మాలి, పెన్ పవర్, మార్చి 14.**మండలంలో నౌపడ పరిసర గ్రామాల్లో, గత కొన్ని నెలలుగా ఎయిర్టెల్ నెట్వర్క్ ఇబ్బంది పెడుతున్న విషయం తెలిసిందే, కానీ ఇప్పటికీ.. చూసి చూడనట్టుగా, విని విన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు ఎయిర్టెల్ సిబ్బంది. వివరాల్లోకి వెళితే గత కొన్ని నెలలుగా ఎయిర్టెల్ నెట్వర్క్ చక్రం తిరగతాఉంది అని లభో దిబ్బమంటూ కొన్ని వందల సార్లు నెట్వర్క్ ఇంజనీర్లకు చెప్పుకున్నప్పటికీ వారి స్వలాభం చూసుకొని కస్టమర్లను ఇబ్బంది పెడుతు, రిస్కు సిబ్బందిలా బెడ్ రూమ్ లో బాత్రూం లలో తనిఖీ చేసి మా నెట్వర్క్ సూపరు.. మీ సెల్ ప్రాబ్లం అంటూ వెనుదిరిగిన రోజులు చాలా ఉన్నాయి. నౌపడ పరిసర ప్రాంతాల్లో ఎయిర్టెల్ అంటే ఇస్ ఎ బ్రాండ్. అలాంటి నెట్వర్క్ ను విమర్శలకు తావిచూపేలా చేస్తున్నారు ఎయిర్టెల్ నెట్వర్కింగ్ ఇంజనీర్స్. దానికి కారణం లోకల్ నెట్వర్క్ ఇంజనీర్స్ నా లేదా ఎంటైర్ సిబ్బందా! అంటూ గ్రామస్తులు వాపోతున్నారు. ఇది ఇలానే కొనసాగితే పోర్టింగ్ పెట్టుకుంటామని అప్పటికైనా పై వారికి తెలుస్తుందని నౌపడ మరియు పరిసర గ్రామస్తులు, ప్రజలు తెలుపుతున్నారు. దీనికి యాజమాన్యం ఏమంటుందో వేచి చూడాల్సిందే.

## విశాఖ జూ లో చిరుత మృతి

వయోభారం అనారోగ్యంతో చిరుత మృతి: జూ క్యూరేటర్ మంగమ్మ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 14:** విశాఖపట్నం ఇందిరా గాంధీ జంతుప్రదర్శన శాల లో "సుధ" అనే ఆడ చిరుత పులి గురువారం సాయంత్రం మృతి చెందినట్లు జూ క్యూరేటర్ మంగమ్మ తెలిపారు.20 సంవత్సరాలు వయస్సు కలిగిన ఈ చిరుత మయోకార్డియల్ ఇంఫార్జన్ డిసీజ్ కారణంగా మృతి చెందిందినట్లు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ వెల్లడించారని ఆమె తెలిపారు.చిరుత సగటు జీవిత కాలం 12 నుండి 15 సంవత్సరాలు కాగా జూ సంరక్షణలో ఉండడంవలన 20 సంవత్సరాలు చిరుత జీవించిందన్నారు.

## నగరంలో ఘనంగా హెూలీ వేడుకలు







- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 14:**రంగుల సమ్మేళనం కేరింతల నడుమ వయసుతో నిమిత్తం లేకుండా ఆనందోత్సవాల మధ్య నగరంలో ప్రజలుహెూలీ సంబరాలు జరుపుకున్నారు. శాంతి భద్రతలు తలెత్తుకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. నగరంలోని కాకుండా ఋషికొండ, ఆర్కే బీచ్ లలో ద్వారకా ఏసిపి అన్నెపు నరసింహమూర్తి ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు శాంతి భద్రతలను పర్యవేక్షించారు ఎటువంటి వాంఛనీయ సంఘటన జరగకుం డాచర్యలు చేపట్టారు. .హెూలీ పండుగను ఆనందోత్సవాలు మధ్య చేసుకునేలా చర్యలు చేపట్టారు.నగర ప్రధాన ప్రాంతాలే కాకుండా ఆరిలోవ పరిసర ప్రాంతాలలో చిన్నారులు రంగులను చిమ్ముకుంటూ హెూలీ పండుగ జరుపుకున్నారు.ఓల్డ్ డైరీ ఫారం ఇందిరా గాంధీ నగర్ లో ఆనందమార్గ్ చిల్డ్రన్ హెూమ్ లో హెూలీ వేడుకలు జరుపుకున్నారు.



## మహిళ శక్తి యాప్ తప్పనిసరిగా ఇన్స్టాల్ చేసుకోండి



**హుకుంపేట,పెన్ పవర్ మార్చి14.**అల్లూరి జిల్లా హుకుంపేట మండలంలో స్థానిక పోలీస్ శాఖ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు. హుకుంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ద్వారా ప్రతిష్టాత్మంగా తయారు చేయబడిన శక్తి యాప్ ను ప్రతి ఒక్క మహిళ కలిగి ఉండాలని ఆయన సూచించారు.శక్తి యాప్ ను ఏ విధంగా ఉపయోగించాలో మహిళలకు అవగాహన కూడా కల్పించారు.మహిళలు ఏదైనా ప్రమాదంలో ఉన్నట్టు భావిస్తే. శక్తి ఆప్ తెరిచి ఎస్.ఓ.ఎస్ ద్వారా ఆడియో లేదా వీడియో సమాచారం.అందిస్తే సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం అందుతుందని పోలీస్ సిబ్బంది స్పందించి మహిళలకు రక్షణ కల్పించవచ్చని అవగాహన కల్పించారు.

## ఈనెల16 న ఆదివారం ఉత్సవ కమిటీ ఏర్పాటు

స్థానిక సర్పంచ్ సమీడా పూర్ణిమ



**హుకుంపేట,పెన్ పవర్ మర్చి 14.**అల్లూరి జిల్లా హుకుంపేట కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ ఉత్సవ కమిటీ ఈనెల 16న ఆదివారం సాయంత్రం 5 గంటల సమయానికి శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద మోదకొండమ్మ తల్లి పండగ తేదీలు నిర్ణయించుట కొరకు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయుట కొరకు సర్పంచ్ సమీడా పూర్ణిమ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది హుకుంపేట పంచాయతీలో ఉన్న గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,ఉద్యోగస్తులు, వర్తక సంఘ పెద్దలు,గ్రామ పెద్దలు,యూత్ యంగ్ బాయ్స్ మీడియా మిత్రులు అందరు ఈ సమావేశానికి హాజరు కావాలి అని ఆమె కోరారు.

# రూ.49.65 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు రోడ్డుకు శంకుస్థాపన








**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 14 :** జీవీఎంసీ 90వ వార్డ్,లక్ష్మీనగర్ వాసుల ఎన్నో యేళు ్ళగా సరైన రోడ్డు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా ఉండటం వల్ల నిధులు మంజూరు చేసినా పనులు జరగలేదని, కూటమి ప్రభుత్వం యేర్పడ్డ తరువాత కొండవాలు ప్రాంతాల్లో పలు సమస్యను 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా స్పందించి, పశ్చిమ నియోకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గణబాబు సూచన మేరకు రూ.49.65లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, కాలువలు, సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏఈ వెంకట లక్ష్మీ, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, సోమేశ్, టిడిపి జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడి రాజు, యలమంచిలి కిశోర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిల్లల మాణిక్యం, కరిమిజ్జి రమణ, వెంకట లక్ష్మి, జ్యోతి, శ్రీను పట్నాయక్, పోతల సతీష్, సన్నీ, రామకృష్ణ, లతా, రమణమ్మ, పలక సత్యవేణి, యల్లయమ్మ, కృష్ణ వేణి, మిశ్రా, రమణ, అప్పారావు, త్రినాథ్, పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా సింహాచలం అప్పన్న పెళ్లి చూపులు



శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి కన్నుల పండుగ డోలోత్సవం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 14 :** అప్పన్న ఆలయములో వార్షికోత్సవాలలో భాగంగా పూర్ణిమ రోజున డోలోత్సవం ఆనవాయితీ నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని గ్రామీణులు బొట్టెనడుగు పున్నమిగా వ్యవహరిస్తారు. స్వామి వార్షిక తిరుకల్యాణోత్సవం శుక్రవారం గ్రామదేవత పైడితల్లమ్మ కుమార్తెతో పూర్ణిమ రోజున నిశ్చితార్థం చేసుకుంటాడని గ్రామీణుల పుక్కిట పురాణం. ఉత్సవాన్ని పురస్కరించుకుని మెట్ల మార్గంలో స్వామిని కొండదిగువకు తీసుకురాగా, సోదరి పైడితల్లమ్మతల్లి ఆలయానికి వెళ్లి వచ్చిన తర్వాత ప్రధాన కూడలిలోని పుష్కరిణి మండపంలో ఆలయ పండితులు డోలోత్సవం, ఘనంగా నిర్వహించారు. అనంతరం రంగులు జల్లుకుని వేడుకగా ఘనంగా నిర్వహించారు. స్వామికి వివాహ నిశ్చితార్థాన్ని పురస్కరించుకుని పంచదార పానకాన్ని నివేదిస్తారు. ఈ సందర్భంగా అప్పన్నస్వామి సింహగిరిపై కొండదిగువకు చేరుకుని ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య ఉత్సవం, అనంతరం గ్రామంలోని ప్రధాన మూడు మాడవీధుల్లో తిరువీధి నిర్వహిస్తారు.





# సమగ్ర విచారణ చేపట్టి బాధిత రైతులకు న్యాయం చేయాలి





## పెందుర్తి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)

**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 14 :** సమగ్ర విచారణ చేపట్టి బాధిత రైతులకు న్యాయం చేయాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైతులకు సంఘీభావం తెలిపారు. నార్త్ సింహాచలం నుంచి పెందుర్తి వరకు ప్లై ఓవర్ బ్రిడ్జి ఇటీవల నిర్మించేందుకు రైల్వే అధికారులు సన్నాహాలు చేస్తున్నా తరుణంలో హద్దులు ఏర్పాటు చేస్తున్నప్పుడు, వెంకటాపురం నుండి చింతలగ్రహారం వరకు భూములు స్థానిక రైతుల నష్ట పరిహారం ఇవ్వాలని, చేస్తున్న పోరాటానికి సీపీఐ నాయకులు ఆర్ శ్రీనివాస్, వై రాంబాబు నేతృత్వంలో పొర్లుపాలెం రైతుల ఆందోళన శిబిరం వద్దకు సీపీఐ బృందం వెళ్లి పూర్వాపరాలు రైతులతో మాట్లాడి తెలుసుకొని, వారికి సంఘీభావం తెలిపారు. ఈ సంధర్భంగా రైతులు సీపీఐ బృందంతో కొన్నీ తరాలగా మేఘాద్రి నుంచీ నీరు వచ్చే సమయంలో నీరు తీసుకొని, కొన్ని పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామని, కొన్నాళ్ళు సిస్తులు కూడా చెల్లించామని తెలిపారు. ఇప్పుడు రైల్వే అధికారులు నష్టపరిహారం సింహాచలం దేవస్థానంకు చెల్లిస్తామనటం ఎంతవరకు సబబు అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మాట్లడుతూ మీ సమస్య పై సంబధిత అధికారుల దృష్టికి సిపిఐ గా తీసుకువెళ్ళి సమగ్ర విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కోరతామని మీకూ అన్నివేళలా మెము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పెందుర్తి, బర్ధన్ నగర్ శాఖ కార్యదర్శులు ఎన్.అసిరినాయుడు, ఎ.అన్నపూర్ణ, పెందుర్తి పార్టీ సభ్యులు అరుణ, డి.తాతారావు, బి.సింహాద్రి, బినాగేష్, జి. అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభనగర్లో రోడ్డు పనులు ప్రారంభం





**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 14 :** గ్రేటర్ విశాఖ 92వ వార్డు, పద్మనాభనగర్ ప్రధాన రహదారిలో సుమారు రూ.20 లక్షల రూపాయల పనులకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు పాల్గొని, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రాష్ట్రంలో రోడ్లు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. మరల ఈ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో పాడైపోయిన రోడ్లను బాగు చేయడానికి, కొత్త రోడ్లను వేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ వెంకటలక్ష్మి, 92వ వార్డు ప్రధాన కార్యదర్శి కంపర ఆనంద్, సాలాపు పైడిరాజు, ఇల్లపు తాతబాబు, చింతాడ పద్మ, గొల్లవిల్లి వెంకట్రావు, బుదిరెడ్ల అప్పలరాజు, రుద్రరాజు నారాయణరాజు, రమేష్ రాజు, కాకి అప్పారావు, బల్ల రామనాయుడు, కట్ట పెంటయ్య, మత్స్యపురి గౌరీ ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మొదలగు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లండి-అరకు సీఐ హిమగిరి



**డుంబ్రిగుడ :పెన్ పవర్ మార్చి 14. :**-పది పరీక్షలకు భయాన్ని వీడి ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని అరకు సీఐ హిమగిరి విద్యార్థులను ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, బాలుర గిరిజన ఆశ్రమ, బాలికల పాఠశాలలను తనిఖీ వారితో ముచ్చటించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై పరిశిలించిన ఆయన మాస్ కాపీయింగ్ కు తావులేకుండా చూడాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు.అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థులతో మాట్లాడ్డారు. పాఠశాల స్థాయిలోనే ఉన్నత చదువులకు అస్కారంగా ఉంటుందని, పది పరీక్షలను నిర్భయంగా హాజరై మంచి ఫలితాలను సాధించాలన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు గంజాయి, మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైం నేరాలపై అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు విరాళం



**సింహాచలం, పెన్ పవర్, మార్చి 14 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాదమునకు నెల్లూరు జిల్లా కావలి మండలం పాత పెంట గ్రామానికి చెందిన వి. బాలకృష్ణ దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని, స్వామివారి నిత్య అన్న ప్రసాదం నకు రూ.1,00,116లు నగదు రూపంలో పిఆర్ఓ ఆఫీస్ నందు గల డొనేషన్ కౌంటర్ నందు నగదు చెల్లించి రసీదు పొంది యున్నారు. వీరికి సీనియర్ సహాయకులు సూర్యనారాయణ స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు సంబంధించిన బాండ్ అందజేశారు. తదుపరి దాతకు దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ పర్యవేక్షణ అధికారి ప్రసాదాలను అందించారు.

## శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి నిత్య అన్నదానానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, మార్చి 14 :** శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాదమునకు విశాఖపట్నం జిల్లా పెందుర్తిమండలం సుజాతనగర్ సాయి బాలాజీ టవర్స్ కు చెందిన దొగ్గ రామకృష్ణ దంపతులు స్వామివారిని దర్శించుకుని, నిత్య అన్న ప్రసాదంనకు రూబీ1,00,000 లు నగదు రూపంలో పిఆర్ఓ ఆఫీస్ నందు గల డొనేషన్ కౌంటర్ నందు నగదు చెల్లించి రసీదు పొంది యున్నారు. వీరికి సీనియర్ సహాయకులు సూర్యనారాయణ స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు సంబంధించిన బాండ్ అందజేశారు . తదుపరి దాతకు దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వామివారి ప్రసాదాలను అందించారు.

## చాపరాతిపాలెం పరిసర గ్రామ ప్రజలకు జియో సేవలు అందుబాటు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ చాపరాతి పాలెం లో గల జియో టవర్ ద్వారా శుక్రవారం నుండి సిగ్నల్ అందుబాటులోకి వచ్చాయి అని అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు వసుపరి తిమోతి తెలిపారు. టవర్ నిర్మించి సుమారు సంవత్సరం అవుతున్నప్పటికీ సేవలు అందుబాటులో లేకపోవడంతో అధికారులకు తెలియజేయడం జరిగిందని వారు వెంటనే స్పందించి టవర్ నుండి సిగ్నల్ అందుబాటులోకి తీసుకువచ్చారని అందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. చాపరాతిపాలెం టవర్ వలన చాపరాతిపాలెం, రంపుల, డోకులూరు,కోకితపాడు,బంధ వీధి,పెదలంక గాదెకొండ ఇలా సుమారు 15 గ్రామాల ప్రజలకు సిగ్నల్ రావటం వలన ఆనందం వ్యక్తపరిచారని తిమోతి తెలిపారు.

# రాజకీయాల్లో హూందాతనం మిస్సవుతోందా

**హైదరాబాద్ మార్చి 14, పెన్ పవర్:** రాజకీయాల్లోహుందాతనం పాటించాలి. సభా మర్యాదలను గౌరవించాలి. సభా సాంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకోవాలి. అయితే ఏపీలో ఆ పరిస్థితి లేదు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాలేదు. దీంతో తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే కానీ సభకు రానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. కనీసం ఆయన స్పీకర్ ఎంపిక సమయంలో కూడా సభకు హాజరు కాలేదు. స్పీకర్ ఎంపికలో ప్రతిపక్ష నేతదే కీలక పాత్ర. ఒకవైపు ప్రభుత్వ అధినేత, రెండో వైపు ప్రతిపక్ష నేత కలిపి స్పీకర్ ను గౌరవప్రదమైన కుర్చీలో కూర్చోబెట్టాల్సి ఉంటుంది. ఈ సాంప్రదాయానికి దుమ్మా కొట్టారు జగన్మోహన్ రెడ్డి.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత శాసనసభకు హాజరయ్యారు జగన్మోహన్ రెడ్డి. పులివెందుల శాసన సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. కొద్దిసేపటికి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అటు తరువాత ఆయన సభకు హాజరు కాలేదు. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడం వల్లే తాను సభకు హాజరు కాలేదని తేల్చి చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే వరుసగా 60 రోజులపాటు సభకు హాజరు కాకుంటే అనర్హత వేటు పడుతుందని చెప్పుకొచ్చారు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు. దీంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేశారు. పది నిమిషాలు సభలో కూర్చున్నారు. అటు తరువాత సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. కనీసం గవర్నర్ ప్రసంగాన్ని కూడా వినలేదు.అయితే తెలంగాణ శాసనసభకుహాజరయ్యారు బిఆర్ఎస్ పక్ష నేత కెసిఆర్. 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. సుమారు ఏడాదిన్నర తరువాత కెసిఆర్ సభకు హాజరయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని పూర్తిస్థాయిలో విన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డు చెప్పినా.. కెసిఆర్ మాత్రం అసాంతం విన్నారు. అనంతరం స్పీకర్ సభను వాయిదా వేయడంతో తమ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి బయటికి వెళ్లిపోయారు. సీన్ కట్ చేస్తే కెసిఆర్, జగన్ మధ్య అదే తేడా అంటూ ఎక్కువ మంది వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ది వ్యూహాత్మక తప్పిదమని ఎక్కువమంది కామెంట్స్ చేస్తున్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో శాసనసభను ఆయన వినియోగించుకోలేకపోతున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎంతవరకు విపక్ష నేత కోసం పరితపిస్తున్నారని.. కానీ తాను ఒక విపక్ష ఎమ్మెల్యేను అన్న విషయాన్ని మరిచిపోతున్నారని ఎక్కువమంది గుర్తు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి తీరును తప్పుపడుతున్నారు. ఈ విషయంలో తన రాజకీయ మిత్రుడు కేసిఆర్ నుంచి గ్రహించాలని కూడా సూచిస్తున్నారు.

# సునీతా విలియమ్స్ ప్రయాణానికి మళ్లీ బ్రేక్...

**న్యూఢిల్లీ, మార్చి 14, పెన్ పవర్:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అనేక నెలల పాటు చిక్కుకుపోయి, ఇంకొన్ని రోజుల్లో భూమికి తిరిగి రావాల్సిన వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్లకు మరో షాక్! వారిని భూమికి తిసుకొచ్చేందుకు బయలుదేరాల్సిన స్పేస్ఎక్స్ మిషన్.. చివరి నిమిషంలో ఆగిపోయింది. రాకెట్ లాంచ్ప్యాడ్లో చివరి నిమిషంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో బుధవారం క్రూ-10 ప్రయోగాన్ని వాయిదా వేసింది స్పేస్ఎక్స్.బోయింగ్కు చెందిన స్టార్లైనర్లో ప్రయాణించిన తర్వాత వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్లు తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్లాన్ ప్రకారం.. అనుభవజ్ఞులైన అయిన వ్యోమగాములు కేవలం ఎనిమిది రోజులు మాత్రమే ఐఎస్ఎస్లో ఉండాలి. కానీ ఇప్పుడు 9 నెలలు దాటేసింది. వారిని అంతరిక్షంలోకి తీసుకెళ్లిన బోయింగ్కు చెందిన స్టార్లైనర్ క్యాప్సూల్ గత ఏడాదే భూమికి తిరిగి వచ్చింది.ఇద్దరు అమెరికా వ్యోమగాములు, జపాన్, రష్యాకు చెందిన ఒక్కొక్క వ్యోమగాములతో కూడిన నలుగురు సభ్యుల బృందంతో కేప్ కెనవెరాల్లోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ఎక్స్ క్రూ-10 రాకెట్ని స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 7.48 గంటలకు ప్రయోగించాల్సి ఉంది. కానీ.. కౌంట్డౌన్ సమయంలో రాకెట్ లాంచ్ని రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. హైడ్రాలిక్ సిస్టెమ్లో సమస్యలు ఇందుకు కారణం. ఈ రాకెట్ లాంచ్ మళ్లీ ఎప్పుడు ఉంటుందో స్పేస్ఎక్స్ ప్రకటించలేదు!స్పేస్లో చిక్కుకుపోయిన వ్యోమగాములను త్వరగా తీసుకురావాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, స్పేస్ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ విజ్ఞప్తి చేయడంతో.. ఈ రాకెట్ లాంచ్ని రెండు వారాల ముందుకు తీసుకొచ్చింది నాసా.తొలుత మార్చ్ 26న క్రూ-10 ప్రయోగాన్ని నాసా షెడ్యూల్ చేసింది. కానీ రెడీగా ఉన్న స్పేస్ఎక్స్ క్యాప్సూల్ని స్వాప్ చేయడం ద్వారా మిషన్ను వేగవంతం చేసింది. కొత్త సిబ్బంది ఐఎస్ఎస్కి చేరుకున్న తర్వాత, విల్మోర్-విలియమ్స్, నాసా వ్యోమగామి నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్.. ఇప్పటికే సెప్టెంబర్ నుంచి ఐఎస్ఎస్లో ఉన్న (క్రూ -9 మిషన్) క్యాప్సూల్ ఉపయోగించి భూమికి తిరిగి వస్తారు.బోయింగ్ స్టార్లైనర్ని పరీక్షించిన తొలి వ్యోమగాములుగా విల్మోర్, విలియమ్స్ జూన్లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. అయితే, ప్రొపల్షన్ సిస్టమ్ పనిచేయకపోవడం వల్ల వారు స్పేస్క్రాఫ్ట్లో తిరిగి రావడం చాలా ప్రమాదకరంగా మారింది. అందుకే ఐఎస్ఎస్లో ఉండిపోయారు. దీనికి బదులుగా స్పేస్ఎక్స్ క్యాప్సూల్లో వారిని భూమి మీదకు రప్పించాలని నాసా నిర్ణయించింది.స్టార్లైనర్ అభివృద్ధి 2019 నుంచి నిరంతర సాంకేతిక సమస్యలు, బడ్జెట్ పెరుగుదలను ఎదుర్కొంది. ఇది ప్రోగ్రామ్ని గణనీయంగా ఆలస్యం చేసింది. దీనికి విరుద్ధంగా, కనీసం 4 బిలియన్ డాలర్ల విలువైన నాసా ఒప్పందం కింద అభివృద్ధి చేసిన స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్ చాలా సంవత్సరాలుగా పనిచేస్తోంది. ప్రస్తుతం ఐఎస్ఎస్కి సిబ్బందిని పంపించేందుకు ఉపయోగంలో ఉన్న ఏకైక యూఎస్ వ్యోమనౌకగా ఈ స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్.చాలా నెలల తర్వాత భూమి మీదకు తిరిగి వస్తుండటంతో సునీతా విలియమ్స్ చాలా ఎగ్జైట్ అయ్యారు. కానీ ఇప్పుడు మిషన్ వాయిదా పడింది!

## మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి కల్యాణమహోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేష్

### సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పణ



**మంగళగిరిః పెన్ పవర్:**యుగయుగాల దేవుడు మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి 12.00 గం.లకు నిర్వహించిన స్వామి వారి కల్యాణమహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహస్వామివారికి ప్రభుత్వం తరఫున నారా లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోఛ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివార్లకు విష్వక్షణ ఆరాధన, పుణ్యాహవాచనం రక్షాబంధనం, మధుపర్క నివేదన, స్వామివారి పాదపక్షాలన, విశేష అర్చన, మహా సంకల్పం, ముత్యపు తలంబ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్ ఎడ్యుకేషన్ లో కీలక మార్పులు



**రాజమండ్రి, మార్చి 14, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోధనలో కీలక సంస్కరణలకు బోర్డు అమోదం తెలిపింది. ఇంటర్మీయట్లో ప్రస్తుతం ఉన్న మ్యాథ్స్ ఎ-బిలు ఇకపై ఒకే సబ్జెక్టుగా, బాటనీ-జువాలజీలను ఒకే సబ్జెక్టుగా బోధిస్తారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇది అమల్లోకి రానుంది. ఏప్రిల్ 1 నుంచి ఇంటర్ తరగతులు మొదలవుతాయి.ఇంటర్ విద్యా బోధనలో కీలక సంస్కరణలో ఏపీ ఇంటర్ బోర్డు అమోదం తెలిపింది. విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పచ్చజెండా ఊపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అమరావతి అసెంబ్లీలోని పేషిలో మంత్రి లోకేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఇంటర్మీడియట్ లో విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కాలేజిలవైపు ఆకర్షించేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజిల విద్యార్థులను తయారుచేసేందుకు 2025-26 విద్యాసంవత్సరం నుంచి క్యాలెండర్ లో మార్పులు చేపట్టారు.ఈ విద్యా సంవత్సరం నుంచి ఏపీలో ఇంటర్ జూన్ 1వతేదీకి బదులుగా ఏప్రిల్ 1 నుంచే ప్రభుత్వ కళాశాలలు ప్రారంభమవుతాయి. జూన్ 1 వ తేదీకి బదులుగా ఏప్రిల్ 7 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభిస్తారు.2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలను మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు. ట్యాబులేషన్ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు. డిజిలాకర్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సజావుగా ఆన్లైన్ యాక్సెస్ ఉండేలా 1973 నుండి 2003 వరకు ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల డేటాను డిజిటలైజ్ చేస్తారు.ఇంటర్ లో చేరే విద్యార్థులకు సబ్జెక్టుల ఎంపికలో సౌలభ్యాన్ని పెంచి, బహుళవిభాగ అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఈ విద్యాసంవత్సరం నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎలక్టివ్ సబ్జెక్టులను 2వ సబ్జెక్టుగా ప్రవేశపెట్టనున్నారు. లాంగ్వేజెస్, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాల్లోని 24 ఆప్షన్స్ లో ఒక సబ్జెక్టును 2వ సబ్జెక్టుగా ఎంపిక చేసుకోవచ్చు.జూనియర్ కళాశాలల్లో ఎంబైపిసి ప్రవేశపెట్టాలనే ప్రజల డిమాండ్ కు అనుగుణంగా ఈ విద్యాసంవత్సరం నుంచి మ్యాథ్స్, బయాలజీ సబ్జెక్టులు అంతర్భాగాలుగా 6 సబ్జెక్టులతో ఎం.బైపిసి కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 14 సబ్జెక్టులకు (సైన్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్ సహా) సవరించిన సిలబస్తో కొత్త పాఠ్యపుస్తకాలు ఈ విద్యా సంవత్సరం నుంచే అమలులోకి వస్తాయి.ఇంటర్మీడియట్ లో ఇప్పటివరకు రెండు సబ్జెక్టులుగా పరిగణిస్తున్న మ్యాథ్స్ ఎ, బిలను ఇకపై ఒకే సబ్జెక్టుగా విలీనం చేశారు. అలాగే బైపిసి విద్యార్థులకు బాటనీ, జువాలజీలు కలిపి ఒకే సబ్జెక్టు ఉండేలా విలీనం చేశారు. ఈ విలీనం వల్ల ఆయా సబ్జెక్టులకు సమాన వెయిటేజీ లభిస్తుంది.ఈఏపిసెట్, జెఇఇ, నీట్ వంటి పరీక్షలకు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను సన్నద్ధం చేయడానికి సమగ్ర పోటీ పరీక్షల కోచింగ్ మెటీరియల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు తయారు చేస్తుంది. ఈ మెటీరియల్ బోర్డు పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మెటీరియల్ ను ఉచితంగా అందజేస్తారు.కాంపిటీటివ్ బేస్డ్ ఎసెస్ మెంట్ కోసం ఇంటర్మీడిటయట్, సైన్స్, హ్యూమనిటీస్ విభాగాలప్రశ్నల్లో 10% తప్పనిసరిగా బహుళ-ఎంపిక ప్రశ్నలు, ఖాళీలను పూరించే రూపంలో

ఒక మార్కు ప్రశ్నలు ఉండేలా కొశ్చన్ పేపర్ రూపొందించాలని నిర్ణయించారు. స్థాయి ప్రకారం సిలబస్ సవరణ, వృత్తి విద్యార్థుల కోసం డ్యుయల్ సర్టిఫికేషన్ ను ప్రవేశపెట్టనున్నారు. నైపుణ్య పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి వీలుగా ప్రమాణాలను నిర్ణయించారు. సమగ్ర నిబంధనలను అభివృద్ధి చేయడం, వృత్తిపరమైన సిలబస్‌ను మెరుగుపరచడం కోసం భారత ప్రభుత్వ జాతీయ మండలితో సహకరించేలా ప్రణాళిక రూపొందించారు.వృత్తిపరమైన కోర్సుల పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు పరిశ్రమలకు అవసరాలకు తగ్గట్టుగా సవరించడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవాలని నిర్ణయించారు.

# రజనీ.. రోజా...నెక్ట్స ఎవరు...



**గుంటూరు, మార్చి 14, పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ లో వైసిపి నేతల అవినీతి వ్యవహారాలపై అధికారులు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగానే ఫోకస్ పెట్టారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిపోయిన నాయకులపై ఇప్పుడు చంద్రబాబు నాయుడు గట్టిగా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. మాజీ మంత్రుల అవినీతి వ్యవహారాలపై లెక్కలు తేల్చేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. చిత్తూరు జిల్లాకు చెందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. త్వరలోనే ఆయనను అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి.తాజాగా వైసీపీ మాజీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి పై కూడా సిఐడి అధికారులు ఫోకస్ పెట్టారు. ఇక ఇప్పుడు మాజీ మంత్రి ఆర్కే రోజాపై గట్టి ఫోకస్ పెట్టింది రాష్ట్ర ప్రభుత్వం. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన ఆర్కే రోజా.. అవినీతి వ్యవహారాల్లో కూడా అదే దూకుడు ప్రదర్శించారనే ప్రచారం అప్పట్లో పెద్ద ఎత్తున జరిగింది.ప్రధానంగా ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం లో? ఆమె క్రీడా శాఖ మంత్రిగా పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారనే ఆరోపణలు అప్పట్లో టిడిపి నేతలు చేశారు. ఇక టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమెపై కఠిన చర్యలు ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు. అయితే రోజా విషయంలో ఇప్పటివరకు అధికారులు ఎక్కడా దూకుడు ప్రదర్శించలేదు. అటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమె విషయంలో సైలెంట్ గానే ఉండిపోయింది. ఇక తాజాగా దీనిపై చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఆడుదాం ఆంధ్ర పేరుతో భారీగా నిధులు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు రావడంతో.. రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దీనిపై సోమవారం కూడా అసెంబ్లీలో చర్చ జరిగింది. దాదాపు 119 కోట్ల నిధులు ఆడదాం ఆంధ్ర పేరుతో దుర్వినియోగం అయినట్లు గుర్తించారు. ముఖ్యంగా బ్యాట్లు అలాగే క్రికెట్ కిట్లు కొనే విషయంలో ఆర్కే రోజా అవినీతికి పాల్పడ్డారు అని ఆరోపణలు వినిపించాయి. నాసిరకం క్రికెట్ బ్యాట్లను అప్పట్లో పంపిణీ చేశారని క్రీడాకారులు కూడా ఆరోపించారు.దీనిపై పలు వీడియోలు కూడా సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. ఇప్పుడు వాటన్నింటినీ బయటకు తీసి అవినీతి వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. అటు మరో మాజీ మంత్రి విడదల రజనీపై కూడా కేసుల నమోదు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీనిపై గవర్నర్ అనుమతి తీసుకునేందుకు కూడా సిఐడి అధికారులు ఇప్పటికే ఒక లేఖ కూడా రాశారు. గవర్నర్ అనుమతి వస్తే ఆమెపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకునే అవకాశాలు కనబడుతున్నాయి.

# పడిపోతున్న పులులు, సింహాలు

**గాంధీనగర్, మార్చి 14, పెన్ పవర్:** క్రమంగా తగ్గిపోతున్న పులుల సంతతి పరిరక్షణలో గుజరాత్ లోని గిర్ అభయారణ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఆసియాటిక్ సింహాల సంరక్షణకు అనేక జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే.. రాష్ట్రంలోని పులులు పెద్ద ఎత్తున మృత్యువాత పడుతున్నాయని అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 చివరికి గత రెండేళ్లలో రాష్ట్రంలో 286 సింహాలు చనిపోయాయని గుజరాత్ ప్రభుత్వం అసెంబ్లీలో అంగీకరించింది. వాటిలో 228 సహజ కారణాల వల్ల మరణించగా, 58 అసహజ మరణాలు సంభవించాయని తెలిపంది. ఈ సంక్షోభం చిరుతపులి సంతతికి కూడా విస్తరించినట్లు గణాంకాలతో సహా వెల్లడించింది. చిరుతల్లో గత రెండేళ్ల కాలంలో 456 మరణాలు సంభవించినట్లు గుర్తించిన అధికారులు.. వాటిలో 303 సహజ కారణాల వల్ల, 153 అసహజ కారకాలతో ప్రాణాలు కోల్పోయాయని ప్రకటించిందిగిర్ అభయారణ్యం ద్వారా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్న గుజరాత్ రాష్ట్రంలోని ఏటికేటా.. సింహాలు, పులుల్లో అసజహ మరణాల సంఖ్య పెరుగుతుండడం కలవరపెడుతోంది. ఇదే విషయమై ప్రతిపక్ష ఎమ్మెల్యే శైలేష్ పర్మార్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఈ గణాంకాలను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వివరణ ఇచ్చారు. రెండేళ్ల క్రితం అంటే 2023లో మొత్తంగా 121 సింహాల చనిపోగా, 2024 నాటికి ఆ సంఖ్య 165కు పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ మరణాల్లో పెద్ద సింహాలతో పాటు వాటి పిల్లల్లోనూ మరణాలు కనిపిస్తున్నాయని తెలిసింది. గుజరాత్ అధికారుల నివేదిక ప్రకారం.. 2023 నాటి మరణాల్లో.. మొత్తం 58 పెద్ద సింహాలు చనిపోగా, మరో 63 సింహపు పిల్లలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. ఇక.. 2024 నాటికి ఈ సంఖ్య 85 సింహాలకు పెరగగా.. మరో 80 సింహపు పిల్లలు మృత్యువాత పడ్డాయని తెలిపింది.సింహాల మరణాల్లో సహజ మరణాలు, అసహజ మరణాలుగా వర్గీకరించిన అధికారులు.. సహజ కారణాల వల్ల 102 పెద్ద సింహాలు, 126 పిల్లలు మరణించినట్లు తెలిపారు. అదే సమయంలో అసహజ రీతిలో చనిపోయినట్లుగా గుర్తించిన సింహాల్లో 41 పెద్ద సింహాలు, 17 సింహపు పిల్లలు ఉన్నాయని, ఇవన్నీ అసహజ రీతుల్లో మృత్యువాత పడడమే ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు.మొత్తంగా భారత్లో తరిగిపోతున్న సింహాలు, పులల సంరక్షణకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నా.. మరోవైపు అంతే స్థాయిలో సంక్షోభం ఇబ్బంది పెడుతోందని అంటున్నారు. ఈ గణాంకాలు గుజరాత్ రాష్ట్రంలో పెరుగుతున్న సంక్షోభానికి ఉదాహరణలు అని చెబుతున్నారు. గుజరాత్ సింహాల సంఖ్య పరిరక్షణ, ఆవాసాల ముప్పుల గురించి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని అంటున్నారు. సింహాల మరణాల విషయమై ఆందోళనలు కలిగించే విషయాల్ని వెల్లడించిన తర్వాత.. గుజరాత్ ప్రభుత్వం శాసనసభలో చిరుతపులి

మరణాలపై ఆందోళనకరమైన గణాంకాలను వెల్లడించింది. 2023లో 225 చిరుతపులుల మరణాలను ప్రభుత్వం నివేదించింది. ఆ మరుసటి ఏడాది 2024లో మరణాల సంఖ్య స్వల్పంగా పెరిగి 231కి చేరుకున్నట్లు తెలిపింది.రాష్ట్రంలోని చిరుతపులలో 2023లో 154 పెద్ద చిరుతపులులు, 71 పిల్లలు మరణించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే.. 2024లో 162 చిరుతపులులు, 69 పిల్లలు చనిపోయినట్లుగా రికార్డులు వెల్లడిస్తున్నాయి. వీటిలో సహజ కారణాల వల్ల 201 పెద్ద చిరుత పులులు, 102 పిల్లలు మరణించినట్లుగా గుర్తించారు. మొత్తం 303 మరణాలు సంభవించాగా.. వాటిలో 115 చిరుత పులులు, 38 చిన్న కూనలు అసహజ రీతుల్లో చనిపోయినట్లుగా తెలిపారు.

# బాబుపై కేడర్ గుర్రు...లోకేశ్ తో షేర్



**విజయవాడ, మార్చి 13, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నట్లు కనపడుతుంది. ఆ పార్టీ సోషల్ మీడియా లో పోస్టులు చూస్తుంటే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు బీజేపీకి మరింత లొంగిపోవాల్సిన అవసరం ఏముందని పలువురు ముఖ్య కార్యకర్తలు కూడా ప్రశ్నిస్తున్నారు. అందుకు ప్రధాన కారణం సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే. బీజేపీ సభ్యుడే అయినప్పటికీ తమ మద్దతు లేకపోతే బీజేపీ కనీసం ప్రతిపాదనకు అవసరమైన సంఖ్యాబలం కూడా లేదన్నది కార్యకర్తల వాదన. అలాంటి సమయంలో గతంలో తమపై వ్యతిరేకంగా వ్యవహరించిన సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తుంటే ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసే ముందు చంద్రబాబు నాయుడు ఈ నెలలో ఢిల్లీకి వెళ్లి వచ్చారు. అక్కడ అమిత్ షాను కలసి వచ్చారు. అప్పుడే సోము వీర్రాజు పేరు వచ్చినట్లు చెబుతున్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఒకింత అభ్యంతరం చెప్పినప్పటికీ తమ పార్టీ వ్యవహారమని, ఇందులో తమకు సహకరించాలని అమిత్ షా కోరడంతో చంద్రబాబు తప్పనిసరి పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందని ముఖ్య నేతలు చెబుతున్నప్పటికీ కార్యకర్తలు మాత్రం వినడం లేదు. సోము వీర్రాజును చంద్రబాబు వ్యతిరేకిగానే తాము భావిస్తామని, ఆయన పదవి నుంచి తొలగిన తర్వాత మాత్రమే కూటమి ఏర్పడిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రాజధాని అమరావతికి కూడా నాడు వ్యతిరేకంగానే సోము వీర్రాజు పావులు కదిపారని, అప్పుడు చలో అమరావతికి పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చినా సోము వీర్రాజు కేంద్ర నాయకత్వంతో చెప్పి దానిని సమర్థంగా అడ్డుకోగలిగారన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. పైగా చంద్రబాబు వల్లనే ఏపీలో బీజేపీ బలోపేతం కాలేదన్న సోము వీర్రాజు కామెంట్స్ తో కూడిన వీడియోలు కూడా పోస్టు చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తికి సహకరించాల్సిన అవసరం ఏముందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. దీనివల్ల పార్టీ కార్యకర్తల్లోనే కాదు ఓటు బ్యాంకు గా ఉన్న జనంలో కూడా కొంత అసంతృప్తి ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఇంకెంత మందికి అవకాశాలు ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. కేంద్రానికి మన అవసరం ఎంత ఉందో తెలియంది కాదని, అలాగే మనకూ కేంద్ర ప్రభుత్వం అవసరం ఉందని, అంత మాత్రాన లొంగిపోవడం ఎందుకని తెలుగుతమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. ఈరోజు సోము వీర్రాజు వస్తారు. రేపు జీవీఎల్ వస్తారు. ఎల్లుండి విష్ణువర్ధన్ రెడ్డి రారన్న గ్యారంటీ ఏముందంటూ చంద్రబాబును క్యాడర్ ను నిలదీస్తుండటంతో నేతల నుంచి అధినాయకత్వం వరకూ తలలు పట్టుకుంటున్నారు. కేవలం నిధుల కోసం కేంద్రం వద్ద చేతులు కట్టుకుని కూర్చుకునే కంటే అభ్యంతరం చెప్పి మరొకరికి అవకాశం ఇప్పించి ఉంటే బాగుండేదని సూచించారు. మరికొందరు ఒక అడుగు ముందుకేసి చంద్రబాబు బీజేపీ చేతిలో బందీగా తయారయ్యారంటూ కూడా కామెంట్స్ పెడుతున్నారు. ఇది పార్టీ నాయకత్వానికి ఇబ్బందికరంగా మారిందనే చెప్పాలి. మంత్రి నారా లోకేశ్ కు ఎక్కువ మంది క్యాడర్ తమ మనసులో బాధను చెప్పుకుంటుండటం విశేషం.

# కలకలం రేపుతున్న విజయసాయిరెడ్డి లీక్స్



**విజయవాడ, మార్చి 14, పెన్ పవర్:** వైసీపీ హయాంలో మద్యం సరఫరాలో అవకతవకలు జరిగాయని టీడీపీ ఆరోపిస్తుంటే.. అలాంటిదేమీ లేదు.. అంతా పారదర్శకంగానే జరిగిందని వైసీపీ గట్టిగా వాదిస్తోంది. ఇలాంటి టైమ్‌లో.. విజయసాయి రెడ్డి పేల్చిన లిక్కర్ బాంబ్.. ఆంధ్రా పాలిటిక్స్‌ని కుదిపేస్తోంది. నిప్పు లేనిదే పొగ రాదు. ఎంతో కొంత నిజం లేనిదే.. విమర్శలు, ఆరోపణలు రావు! ఇప్పుడు.. ఏపీలో లిక్కర్ స్కామ్ గురించి వినిపిస్తున్న చర్చలు, నాయకుల మాటలు వింటుంటే.. ఇదే అనిపిస్తోంది. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని టీడీపీ బలంగా చెబుతుంటే.. అలాంటిదేమీ లేదని వైసీపీ చెబుతూ వస్తోంది. ఈ విషయంలో రెండు పార్టీలు దెబ్బలాడుకుంటున్న సమయంలో.. వైసీపీలో కీలకంగా పనిచేసిన విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలు.. ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పటివరకు ఈ లిక్కర్ స్కామ్ విషయంలో కొంత కన్ఫ్యూజన్ ఉన్నా.. విజయసాయి రెడ్డి చెప్పిన మాటలు విన్నాక.. తెరలన్నీ తొలగిపోతున్నట్లనిపిస్తోంది. విజయసాయి రెడ్డి వెర్షన్. ఇందులో.. ఇంకో డౌటే అవసరం లేదు. తమ హయాంలో మద్యం సరఫరాలో అవకతవకలే జరగలేదని వైసీపీ గట్టిగా వాదిస్తున్న సమయంలో.. విజయసాయి రెడ్డి పేల్చిన లిక్కర్ బాంబ్ ఆ పార్టీలో కలకలం రేపుతోంది. లిక్కర్ స్కామ్‌లో.. కర్త, కర్మ, క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని తేల్చి చెప్పేశారు. మద్యం సరఫరా అవకతవకల్లో.. పాత్రధారి, సూత్రధారి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనన్నారు. దాంతో.. లిక్కర్ విషయంలో టీడీపీ ఆరోపిస్తున్నట్లుగా.. స్కామ్ జరిగిందనే విషయాన్ని విజయసాయి చెప్పకనే చెప్పారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే.. ఈ వ్యవహారానికి సంబంధించి సీఐడీ కేసు నమోదు చేసింది. దానిపై.. వేగంగా దర్యాప్తు కొనసాగుతోంది. ఎఫ్ఐఆర్‌లోనూ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరు ఉంది. పైగా.. ఇతను వైసీపీ హయాంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. ఆ పార్టీలో కీలక నేతగానూ, పార్టీ పెద్దలకు సన్నిహితుడిగానూ కసిరెడ్డికి పేరుంది. అతని కనుసన్నల్లోనే లిక్కర్ స్కామ్ జరిగిందని విజయసాయి రెడ్డి చెప్పడంతో.. ఏపీలో నెక్స్ట్ ఏం జరగబోతోందనేది ఆసక్తి రేపుతోంది. అంతేకాదు.. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి త్వరలోనే మరిన్ని విషయాలు బయటపెడతానని చెప్పడం కూడా.. పొలిటికల్‌గా మరింత హీట్ రేపుతోంది. వైసీపీ హయాంలో లిక్కర్ పాలసీపై.. శాసనమండలిలోనూ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. గత ప్రభుత్వంలో మద్యం అమ్మకాల్లో అవకతవకలు జరిగాయని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. సిట్ విచారణకు ఆదేశించిన వెంటనే కీలక పత్రాలు తగలబెట్టేశారన్న ఆరోపణల్ని.. వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఖండించారు. వైసీపీ ప్రభుత్వంలో వేల కోట్ల మేర లిక్కర్ స్కామ్ జరిగిందనేది కూటమి నేతల ప్రధాన ఆరోపణ. దీనిపై.. ఇప్పటికే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి ప్రత్యేక విచారణ జరుపుతోంది. ఈ కేసులో వైసీపీలోని కొందరు ముఖ్య నేతల పాత్ర ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు విజయసాయి రెడ్డి మరో కీలక వ్యక్తి పేరు బయటపెట్టారు. దాంతో.. ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందనే విషయం దాదాపుగా క్లియర్ అయిపోయింది. ఎందుకంటే.. గత ప్రభుత్వంలో విజయసాయి రెడ్డి కీలకంగా పనిచేశారు. ఆయనకు అన్నీ తెలుసని.. కీలక ఆధారాలు సైతం ఆయన దగ్గర ఉండొచ్చని అనుమానిస్తున్నారు. రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పిన విజయసాయి రెడ్డి.. వైసీపీ హయాంలో రహస్యాల గుట్టు మొత్తం విప్పేస్తున్నారనే చర్చ కూడా సాగుతోంది. దాంతో.. వైసీపీలోని కీలక నేతలకు చిక్కులు తప్పవంటున్నారు. ప్రధానంగా.. ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు ఏమీ లేకుండా.. డిస్టిలరీల నుంచి నేరుగా మద్యం తెచ్చి అమ్ముకున్నారని.. అలా వేల కోట్లు వెనకేశారనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు.. వాటికి బలం చేకూర్చేలా విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు చేయడం.. వైసీపీలో కలకలం రేపుతోంది. ఇదే సమయంలో.. రాష్ట్ర రాజకీయాల్లోనూ.. ఈ వ్యవహారం హాట్ డిబేట్‌గా మారింది. కొత్త లిక్కర్ పాలసీ, దశలవారీగా మద్య నిషేధం, ప్రభుత్వమే వైన్ షాపులు నిర్వహించే విధానం ముసుగులో.. వైసీపీ పెద్దలు భారీ కుంభకోణానికి పాల్పడ్డారనేది.. చాలా రోజులుగా వినిపిస్తున్న ప్రధానమైన ఆరోపణ. ఈ లిక్కర్ స్కామ్‌లో.. పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఆరోపణలు కూడా ఉన్నాయి. డిస్టిలరీస్‌ని చేజిక్కించుకోవడం నుంచి కొత్త బ్రాండ్ల తయారీ దాకా అంతా మాఫియా తరహాలో జరిగిందనే వాదనలున్నాయి. అసలు లిక్కర్ స్కామ్ విషయంలో.. వైసీపీ ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోపణలేంటి? నెక్స్ట్ ఏం జరగబోతోంది? ఏపీ లిక్కర్ స్కామ్‌లో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిదే ప్రధాన పాత్ర అని తెలుగుదేశం నేతలు గట్టిగా ఆరోపిస్తున్నారు. మద్యం కంపెనీలతో సంప్రదింపులు జరపడం, అడిగినన్ని ముడుపులు ఇచ్చేందుకు అంగీకరించిన సంస్థలకే.. లిక్కర్ సప్లై ఆర్డర్లు దక్కేలా చూడటం, వారి నుంచి వసూలు చేసిన ముడుపుల్ని.. బిగ్ బాస్‌కు చేర్చడంలో.. మిథున్ రెడ్డే కీలకంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. ఇందుకోసం.. వైసీపీ హాయంలో ఐటీ శాఖ సలహాదారుగా పనిచేసిన.. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ముందుపెట్టి.. భారీ నెట్‌వర్క్ రన్ చేశారని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఒక్కో మద్యం కేసుకు.. 150 నుంచి 450 వరకు వసూలు చేశారంటున్నారు. ఈ లెక్కన.. నెలకు 60 కోట్ల చొప్పున నాలుగేళ్లలో 3 వేల కోట్లు కొల్లగొట్టారని తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు. ఈ వసూళ్ల నెట్‌వర్క్ రూపకల్పన, అది పక్కాగా అమలయ్యేలా చూడటం వెనుక మాస్టర్ మైండ్.. ఎంపీ మిథున్ రెడ్డేనని టీడీపీ నేతలు అంటున్నారు. లిక్కర్ కంపెనీల నుంచి కొనుగోలు చేసిన మద్యానికి.. బేసిక్ రేటుని అడ్డగోలుగా పెంచేసి.. అనుచిత లబ్ధి పొందారని అంటున్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని.. ఈ స్కామ్‌ని అంతా తానై నడిపించారని చెబుతున్నారు. అంతేకాదు.. డిస్టిలరీల్లో పాగా వేసి.. వివిధ బ్రాండ్ల మద్యం తయారుచేయించి.. వాటికే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు ఇప్పించుకున్నారని ఆరోపిస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే.. ఏపీలో అతిపెద్ద డిస్టిలరీల్లో ఒకటైన నంద్యాలలోని.. ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌తో పాటు మరో డిస్టిలరీని అనధికారికంగా ఆయన గుప్పిట్లోకి తెచ్చుకున్నారని.. అక్కడే పెద్ద ఎత్తున కొత్త బ్రాండ్లు తయారు చేయించారని ఆరోపిస్తున్నారు. వాటికే.. 2701 కోట్ల విలువైన మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ దగ్గర మొత్తం 235 మద్యం సరఫరా కంపెనీలు నమోదై ఉన్నాయి. అందులో 168 ఏపీలోనివే. వాటిలో.. కేవలం ఏడు సంస్థలకే 9221 కోట్ల విలువైన మద్యం సరఫరా ఆర్డర్లు ఇచ్చారు. అంటే.. 7 సంస్థలకే 60 శాతం విలువైన ఆర్డర్లు కట్టబెట్టారనే విమర్శలున్నాయి. వీటిలో.. అత్యధికంగా గత సర్కార్ పెద్దలకు అస్మదీయ కంపెనీలుగా ఉన్నవాటికి, ముడుపులు చెల్లించిన సంస్థలకేనని.. తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా.. అదాన్ డిస్టిలరీస్.. విజయసాయి రెడ్డి అల్లుడైన రోహిత్ రెడ్డి బినామీ సంస్థ అనే ఫిర్యాదులు కూడా ఉన్నాయ్. దీనికి సొంతంగా ఒక్క డిస్టిలరీ లేదు. విశాఖ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్, పీఎంకే డిస్టిలేషన్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌ని.. సబ్ లీజు పేరిట ఆధీనంలోకి తీసుకొని.. అక్కడ ఉత్పత్తి చేసిన బ్రాండ్లను.. ఈ అదాన్ డిస్టిలరీస్ సంస్థ సరఫరా చేసినట్లుగా తెలుస్తోంది. మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న సంస్థల నుంచి ముడుపుల వసూళ్లకు కూడా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ చెల్లింపుల వ్యవహారాలు చూసేందుకు ప్రతి లిక్కర్ కంపెనీ, డిస్టిలరీ సంస్థ నుంచి ఒకరిని ప్రతినిధిగా నియమించుకున్నారట. అతను.. తనకు బాగా నమ్మకస్తులైన ఇద్దరు, ముగ్గురిని క్యాష్ హ్యాండ్లర్లుగా నియమించుకొని.. వారికి ముడుపుల సొత్తు అప్పజెప్పేవారట. వాళ్లు.. ఇందులో కీలకంగా ఉన్నటువంటి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నియమించిన కొరియర్లకు సొత్తు అప్పగించేవారని చెబుతున్నారు. ఎప్పుడూ ఒకేచోట కాకుండా.. వేర్వేరు ప్రాంతాల్లో ముడుపులు అందజేసేవారని.. ఎప్పటికప్పుడు ఫోన్ నెంబర్లు మార్చేసే వారని అంటున్నారు. ఇక.. ఈ సొమ్ము మొత్తాన్ని ఒక చోటుకు చేర్చేందుకు.. ఓ కీలక వ్యక్తిని ఆర్గనైజర్‌గా నియమించారని.. ఆ నగదు మొత్తాన్ని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి చేర్చేవారని అంటున్నారు. అతని దగ్గర్నుంచి.. పార్టీలోని మరో కీలక నేతకు వెళ్లేదంటున్నారు. అలా వచ్చిన బ్లాక్ మనీని వివిధ రూపాల్లోకి మార్చి.. బిగ్ బాస్‌కు చేర్చేవారనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు.. వైసీపీలో కీలకంగా పనిచేసి.. పార్టీకి దూరమైన విజయసాయి రెడ్డి కూడా లిక్కర్ స్కామ్‌లో పాత్రధారి, సూత్రధారి అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని చెప్పడం కూడా ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఏదేమైనా.. లిక్కర్ స్కామ్ జరిగిందా? లేదా? అనే విషయంలో.. విజయసాయి మాటలతో కొంత క్లారిటీ అయితే వచ్చేసింది. సిట్ దర్యాప్తుతో.. అతి త్వరలోనే అసలు విషయంలో ఏపీ అంతటా రీసౌండ్‌లో వినిపిస్తుందనే చర్చ సాగుతోంది.

# కెమెరా ముందు పులి... జైల్లో పిల్లి!

**కడప, మార్చి 13, పెన్ పవర్:** మీరు మారిపోయారు సార్'... ఒక సినిమాలో ఆయన డైలాగ్ ఎంత పాపులర్ అంటే? క్యారెక్టర్ మార్చుకున్న ప్రతి ఒక్కరి గురించి చెప్పే సమయంలో ఆ డైలాగ్ వాడుతున్నారు. బహుశా ఆయన కూడా ఊహించి ఉండరేమో... తన గురించి ఈ డైలాగు వాడే రోజు ఒకటి వస్తుందని! రెండు వారాల జైలు జీవితంలో ఆయనను చూసిన పోలీసులు, కోర్టులో ఆయన ప్రవర్తన గమనించిన జనాలు 'మీరు మారిపోయారు సార్' అంటున్నారు. 'వీధిలో పులి ఇంట్లో పిల్లి' అనే సామెత వినే ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో కెమెరా ముందు ఆయన విశ్వరూపం చూసిన జనాలు, ఇప్పుడు జైలులో ఆయన ప్రవర్తన తెలిసిన మనుషులు చెప్పే మాట ఒక్కటే... 'కెమెరా ముందు పులి జైల్లో పిల్లి' అని. ప్రతి దానికి ఒక హద్దు ఉంటుంది. ఆ హద్దు మీరి ఆయన మాట్లాడిన సందర్భాలు తెలుగు ప్రజలకు ఇంకా గుర్తు. కెమెరా కనిపిస్తే చాలు... ఎవరి గురించి మాట్లాడుతున్నాం? ఏం మాట్లాడుతున్నాం? అనేది మరచి మహిళల గురించి తప్పుగా మాట్లాడిన రోజులు ఉన్నాయి. ఇప్పుడు ఆయన మెడకు మాటలు (తప్పులు) చాలా అంటే చాలా బలంగా చుట్టుకున్నాయి. మర్రిచెట్టు ఊడల్లా పెనవేసుకుపోయాయి. పీకేద్దాం అని ప్రయత్నించినా కుదరడం లేదు. కేసులు బలంగా ఉండటంతో జైలులో రెండు వారాలు గడపాల్సి వచ్చింది. దాంతో మనిషి బాగా కృంగిపోయాడని సమాచారం. కోర్టులో వెక్కి వెక్కి ఏడ్చినట్టు వార్తలు వచ్చాయి. కోర్టులో కంటే ముందు జైలులో ఏడ్చిన సందర్భాల్లో ఉన్నాయట. దాంతో 'కెమెరా ముందు పులి జైల్లో పిల్లి' అని ఆయన గురించి 'ఆఫ్ ది రికార్డ్' గుసగుసలు వినబడుతున్నాయి. రచయితగా ఆయనకు వందల సినిమాలు రాసిన అనుభవం ఉంది. నటుడిగానూ చాలా సినిమాలు చేశారు. ఐదు పదుల జీవితాన్ని చూశారు. అదంతా ఏమైందో ఏమో... అధికారం ఎవరి శాశ్వతం కాదని గుర్తించలేకపోయారో ఏమో? ఒక పార్టీకి, ఒక నాయకుడికి మద్దతు పలకడం తప్పు కాదు. అది వ్యక్తిగతం. రాజకీయాలలో పార్టీలు మారడం, తమ తమ అభిమాన నాయకులను మార్చడం సహజం. హీరోలు విలన్లు ఎవరూ లేరు ఈ నాటకంలో అని చెప్పినట్టు పరిస్థితులకు తగ్గట్టు చాలా మంది మారుతూ ఉంటారు. ఏ గట్టున ఉన్నా సరే నోరు అదుపులో పెట్టుకోవడం ముఖ్యం కదా!'వడ్డించే వాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్నా పర్వాలేదు' అనేది ఒక సామెత. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడినా చెల్లుతుంది. ఒక్కసారి అధికారం కోల్పోయిన తర్వాత చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సి వస్తుందని లాజిక్ మర్చిపోతే ఎలా!? అందుకు చక్కటి ఉదాహరణ తాజా అరెస్ట్ అనేది రాజకీయ వర్గాలలో సైతం చర్చకు వస్తోంది. జైలు జీవితం సినిమాలలో చూపించినట్లు ఉండదని ఆయనకు బాగా అర్థం అయ్యిందట. కానిస్టేబుల్ క్యారెక్టర్ చేయడం వేరు, జైలులో ఉన్నప్పుడు కానిస్టేబుల్స్ మన పట్ల ప్రవర్తించే విధానం వేరని తెలిసి వచ్చిందట. దాంతో వెక్కి వెక్కి ఏడ్చినట్లు, గుక్క పెట్టినట్లు తెలుస్తోంది. రెండు వారాల జైలు జీవితం ఆయనలో జ్ఞానోదయం కలిగించిందో లేదో గానీ... మెంటల్ కృష్ణ మెంటల్లీ వెరీ వీక్ అంటున్నారు దగ్గర్నుంచి చూసిన జనాలు. కెమెరా ముందు మాట్లాడడం వేరు, మనల్ని ప్రశ్నించే వ్యక్తులు లేనప్పుడు ఇష్టం వచ్చినట్లు చెప్పడం వేరు... కేసులతో కోర్టుల చెట్టు తిరగడం వేరు, పోలీసులతో పాటు న్యాయమూర్తులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం వేరు. లాజిక్స్, లా పాయింట్స్ బయటకు తీసి ప్రశ్నలు అడుగుతుంటే బిక్క మొహం వేసే బదులు... ఆయనను చూసి కెమెరా ముందు రెచ్చిపోయే జనాలు ముందు జాగ్రత్త పడడం మంచిదనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో వ్యక్తం అవుతోంది. ఇంతకీ ఆయన నిజంగా మారిపోయారా? లేదంటే బెయిలు బయటకు రావడం కోసం తనలో ఉన్న నటుడిని బయటకు తీసి నిజమనేట్టు నమ్మించారా!? వెయిట్ అండ్ సీ.

# నాగబాబుకు సినిమాటోగ్రఫీ మంత్రి..?

**విజయవాడ, మార్చి 13, పెన్ పవర్:** జనసేన నేత నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నికవుతున్నారు. ఈరోజు సాయంత్రం అధికారిక ప్రకటన వెలువడనుంది. ఐదు స్థానాలకు ఐదుగురే నామినేషన్లు వేయడం, స్క్రూటినీలో అన్నీ నామినేషన్లు సక్రమంగా ఉండటంతో ఇక ఎన్నికల అధికారి ప్రకటించడమే తరువాయి. అయితే తర్వాత నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని ఇటు పవన్ కల్యాణ్, అటు చంద్రబాబు నాయుడు బహిరంగంగానే చెప్పారు. దీంతో ఎన్నికయిన తర్వాత ఈ నెలలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన వెంటనే నాగబాబును మంత్రివర్గంలో చేర్చుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ అయి నాగబాబు అమాత్యుడిగా మారనున్నారు. ఇక నాగబాబుకు ఇచ్చే పోర్ట్ ఫోలియోపైనే చర్చ జరుగుతుంది. ప్రస్తుతం మంత్రి వర్గంలో ఒక స్థానం మాత్రమే ఖాళీగా ఉంది. ఆ స్థానం నాగబాబు కోసమే రిజర్వ్ చేశారని అందుకే జులైలో ఏర్పాటయిన మంత్రివర్గంలో ఒకటి ఖాళీగా ఉంచారని చెబుతున్నారు. తొలుత రాజ్యసభ అనుకున్నప్పటికీ దానికంటే మంత్రివర్గంలో ఉంటేనే జనసేనను మరింత బలోపేతం చేయవచ్చని పవన్ కల్యాణ్ భావించి ఈ మేరకు ఆయనను ఎగువ సభకు పంపడం కంటే రాష్ట్రానికే పరిమితం చేయాలని నిర్ణయించి ఈ విషయాన్ని చంద్రబాబుకు చెప్పడంతో ఆయన కూడా అందుకు అంగీకరించారు. అయితే నాగబాబుకు ఇప్పుడు ఏ మంత్రి పదవి ఇస్తారన్నది చర్చనీయాంశమైంది. నాగబాబుకు సినిమాటోగ్రఫీకి సంబంధించిన శాఖ ఇవ్వరన్నది గట్టిగా చెప్పొచ్చు. ఎందుకంటే తమ కుటుంబంలో టాలీవుడ్ లో ఎక్కువ మంది ఉండటం, వారు నటులుగా ఉండటంతో ఆ శాఖను తీసుకునేందుకు నాగబాబు కానీ, పవన్ కల్యాణ్ కూడా అంగీకరించరు. దీంతో క్రీడలు, యువజన సర్వీసుల శాఖను నాగబాబుకు కేటయిస్తారన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. ప్రస్తుతం ఈ శాఖను రాజంపేటకు చెందిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి చూస్తున్నారు. వీటితో పాటు ప్రధానమైన రవాణా శాఖను కూడా పర్యవేక్షిస్తున్నారు. ఆయనను రవాణాశాఖకు మాత్రమే పరిమితం చేసి నాగబాబును క్రీడలు, యువజన సర్వీసుల శాఖను అప్పగిస్తే ఇటు పార్టీకి కూడా ఉపయోగం ఉంటుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఇప్పటి వరకూ అయితే ఇదేశాఖ కేటాయిస్తారన్న ప్రచారం అసెంబ్లీలో లాబీయింగ్ జరుగుతుంది.

# అమరావతిలో కీలక పరిణామం.. ప్రభుత్వం ఫుల్ ఫోకస్



విజయవాడ, మార్చి 14, **పెన్ పవర్:** అమరావతి రాజధాని నిర్మాణం పై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పునర్నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభించాలని నిర్ణయించింది. అటు క్యాబినెట్ సబ్ కమిటీ సైతం కీలక సూచనలు చేసింది. కేంద్ర ప్రభుత్వం సైతం అమరావతి రాజధాని నిర్మాణానికి సాయం ప్రకటించింది. కీలక రవాణా, రైల్వే ప్రాజెక్టులను సైతం మంజూరు చేసింది. ప్రపంచం గుర్తించదగ్గ రాజధానుల్లో అమరావతిని చేర్చాలని చంద్రబాబు భావిస్తున్నారు. 2028 నాటికి అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలని చూస్తున్నారు. అయితే ఈ నెల 15న అమరావతి పరిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అన్ని ఏర్పాట్లు చేస్తోంది. వెంకటపాలెం లో గల శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం జరగనుంది. సీఎం చంద్రబాబు తో పాటు పలువురు మంత్రులు హాజరు కానున్నారు. 2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీ అమరావతిని రాజధానిగా ప్రకటించింది. 2018లో సీఎం చంద్రబాబు వెంకటపాలెంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి 25 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 2019లో శంకుస్థాపన కూడా చేశారు. అటు తరువాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమరావతిని నిర్వీర్యం చేసింది. కానీ ఈ ఆలయ నిర్మాణాన్ని మాత్రం పూర్తి చేసింది. 2022లో వైభవంగా ప్రారంభించారు ఈ ఆలయాన్ని. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అధికారుల సమీక్ష వెంకటపాలెం శ్రీవారి ఆలయంలో.. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని టీటీడీ కార్యనిర్వాహణ అధికారి శ్యామలరావు సమీక్ష చేశారు. శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఈ సమావేశం జరిగింది. టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొన్నారు. శ్రీనివాస కళ్యాణం పై అమరావతి గ్రామాల్లో టీటీడీ ప్రచార రథం పై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి అవకాశం ఉండడంతో.. ఆలయ ప్రాంగణంలో గ్యాలరీలు, క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించామని.. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా వాహనాలను ఎక్కడ నిలపాలనే విషయాన్ని భక్తులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తామని తెలిపారు. మొత్తానికైతే అమరావతిలో భారీ ఈవెంట్ కు ప్లాన్ చేసింది తిరుమల తిరుపతి దేవస్థానం.

# హార్దిక్‌పై నిషేధం.. తొలి మ్యాచ్‌కు ముంబై కెప్టెన్‌గా సూర్య






**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎంతగానో లేదు చూస్తున్న ఐపీఎల్ కు మరో వారం రోజుల సమయం మాత్రమే ఉంది. మే 22 నుంచి ఈ మెగా లీగ్ గ్రాండ్ గా ప్రారంభం కానుంది. ప్రతి సీజన్ లాగే ఈ సారి ముంబై ఇండియన్స్ టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. తొలి మ్యాచ్ లోనే తమ చిరకాల ప్రత్యర్థి చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. చెన్నైలోని చిదంబరం స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. సొంతగడ్డ కావడంతో ఈ మ్యాచ్ లో చెన్నై ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. ఈ మ్యాచ్ కు కెప్టెన్ హార్దిక్ పాండ్య అందుబాటులో ఉండడం లేదు. పాండ్య నిషేధానికి గురైన సంగతి తెలిసిందే. గత ఎడిషన్ ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా ఉన్న పాండ్యా వరుసగా మూడు సార్లు స్లో ఓవరేట్‌కు గురయ్యాడు. అంటే, నిర్ణీత సమయంలోగా ఓవర్లు పూర్తి చేయలేకపోయాడు. దాంతో అతనిపై ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం పడింది. ఆ నిషేధం ఈ ఏడాదిలో అమలు కానుంది. రోహిత్ టీ20ల నుంచి తప్పుకున్నారు. దీనికి తోడు హిట్ మ్యాన్ కెప్టెన్సీపై ఆసక్తి చూపించడం లేదు. మరోవైపు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా ప్రారంభ మ్యాచ్ లకు దూరం కానున్నాడు. దీంతో ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభ మ్యాచ్ లో సూర్య కుమార్ యాదవ్ జట్టును నడిపించడం దాదాపు ఖాయమైంది. ప్రస్తుతం సూర్య టీమిండియా టీ20 జట్టుకు కెప్టెన్. అతని కెప్టెన్సీలో భారత్ ఏడాది కాలంగా అద్భుతంగా ఆడుతుంది.

**కఠిన నిబంధనలు..**

మ్యాచ్ చేజారుతుందన్నా.. లేదా కాస్త ఉత్కంఠగా సాగుతోంది అంటే ఆటగాళ్లు సమయాన్ని వృధా చేయడం కామన్. ప్రత్యర్థి ఆటగాళ్ల ఏకాగ్రతను దెబ్బతీయడానికి నలుగురైదుగురు ఒక్కచోట చేరి ప్రణాళికలు రచిస్తుంటారు. గడుస్తున్నా సమయాన్ని అసలు పట్టించుకోరు. దీన్ని కట్టడి చేయడానికే ఐపీఎల్ నిర్వాహకులు కఠిన నిబంధనలు తీసుకొచ్చారు. మొదటి సారి స్లో ఓవర్‌రేట్‌కు గురైతే కెప్టెన్ మ్యాచ్ ఫీజులో 12 లక్షలు కోత విధిస్తారు. అదే రెండో సారి రిపీట్ అయితే రూ. 24 లక్షలు, మూడో సారి రిపీట్ అయితే రూ. 30 లక్షల మ్యాచ్ ఫీజు కోతతో పాటు ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం విధిస్తారు. ఈ రూల్సే పాండ్యాపై నిషేధానికి కారణమయ్యాయి.

# ఈ సారి ఒక్కడే విదేశీయుడు.. ఐపీఎల్ 2025లో స్పెషల్ కెప్టెన్‌గా కమ్మిన్స్






**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 కి రంగం సిద్ధమైంది. మరో వారం రోజుల్లో ప్రపంచంలోని అతి పెద్ద టీ20 లీగ్ మొదలవుతుంది. అభిమానులు ఎంజాయ్ చేయడానికి.. ఆటగాళ్లు బౌండరీలు బాదడానికి ఎక్కువ సమయం లేదు. 10 జట్లు టైటిల్ సమరంలో పోరాడేందుకు సై అంటున్నాయి. ఈ సారి అజింక్య రహానే, పాట్ కమ్మిన్స్ మినహాయిస్తే తమ జట్లకు యంగ్ ప్లేయర్లే కెప్టెన్ కావడం విశేషం. శుక్రవారం (మార్చి 14) ఢిల్లీ క్యాపిటల్స్ అక్షర్ పటేల్ ను తమ జట్టుకు కెప్టెన్ గా ప్రకటించడంతో అన్ని జట్ల సారథులు ఎవరో తెలిసిపోయింది. ఈ సారి ఐపీఎల్ లో ప్యాట్ కమ్మిన్స్ ఒక్కడే విదేశీ కెప్టెన్ కావడంతో అతను ప్రధాన ఆకర్షణగా మారాడు.

ముంబై ఇండియన్స్ (హార్దిక్ పాండ్య), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు( రజత్ పటిదార్), రాజస్థాన్ రాయల్స్ (సంజు శాంసన్), కోల్‌కతా నైట్ రైడర్స్ (అజింక్య రహానే),పంజాబ్ కింగ్స్ (శ్రేయాస్ అయ్యర్), లక్నో సూపర్ జయింట్స్ (రిషబ్ పంత్),ఢిల్లీ క్యాపిటల్స్ (అక్షర్ పటేల్), చెన్నై సూపర్ కింగ్స్ (రుతురాజ్ గైక్వాడ్), గుజరాత్ టైటాన్స్ (శుభమాన్ గిల్) జట్లకు ఇండియా ప్లేయర్స్ కెప్టెన్ కావడం విశేషం. కమ్మిన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ ను నడిపించనున్నాడు. గత సీజన్ లో జట్టును ఫైనల్ కు చేర్చిన కమ్మిన్స్ పై మరోసారి సన్ రైజర్స్ ఫ్రాంచైజీ నమ్మకముంచింది. దీంతో 2025 ఐపీఎల్ సీజన్ కు ఆసీస్ సారథి హైదరాబాద్ జట్టును నడిపించనున్నాడు.ఐపీఎల్ 2025 సీజన్ 22న ప్రారంభమై మే 25న ముగియనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరుగుతాయి. ఇందులో 12 డబుల్-హెడర్ మ్యాచ్‌లు. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి.

ఈ మ్యాచ్‌కు ఈడెన్‌గార్డెన్స్ వేదిక. కోల్‌కతా నైట్ రైడర్స్ సొంత మైదానం, ఐకానిక్ స్టేడియం ఈడెన్ గార్డెన్స్ టోర్నీ ప్రారంభ మ్యాచ్, ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. గత సీజన్ రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 23న తొలి పోరులో రాజస్థాన్ రాయల్స్‌తో అమీ తుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ ఉప్పల్ వేదికగా జరగనుంది. అదే రోజు రాత్రి మాజీ ఛాంపియన్లు చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నాయి.

# రోహిత్, కోహ్లీ కాదు.. టీమిండియాలో నమ్మదగిన బ్యాటర్ అతడే: అనీల్ కుంబ్లే




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ భారత విజయాల్లో ఎంత కీలక పాత్ర పోషించారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఒకప్పటిలా వీరు నిలకడగా ఆడలేకపోతున్నారు. బాగా రాణిస్తున్నా అంచనాలకు తగ్గట్టుగా వీరు రాణించలేకపోతున్నారు. కీలక దశలో వీరు జట్టు కోసం ఆడే విధానం అద్భుతం అనే చెప్పాలి. భారత విజయాల్లో ఎక్కువగా కోహ్లీ, రోహిత్ పేర్లే వినిపిస్తాయి. అయితే వీరిద్దరి కంటే నిలకడగా రాణించే ఆటగాడు శ్రేయాస్ అయ్యర్ అని భారత మాజీ క్రికెటర్ అనీల్ కుంబ్లే చెప్పాడు. అయ్యర్ భారత వన్డే జట్టులో నమ్మదగిన ఆటగాడని కుంబ్లే వివరించాడు. వన్డే ఫార్మాట్‌లో భారతదేశం తరపున అత్యంత నమ్మకమైన బ్యాటర్ గా శ్రేయాస్ అయ్యర్‌ను కుంబ్లే ఎంచుకున్నాడు. పరిస్థితులకు తగ్గట్టుగా జట్టు తరపున అతను ఆడే విధానాన్ని ప్రశంసించాడు. " టీమిండియాలో అయ్యర్ అత్యంత విశ్వసనీయ బ్యాటర్. వన్డే ప్రపంచ కప్‌లో అయ్యర్ ఎలా ఆడాడో మనం చూశాం. 4వ స్థానంలో ఇన్నింగ్స్‌ను నియంత్రించడమే కాకుండా, పరిస్థితులకు తగ్గట్టుగా వేగంగా ఆడాడు. అయ్యర్ లాంటి బ్యాటర్ భారత్ కు ఈతో అవసరం. శ్రేయాస్ మిడిల్ ఆర్డర్ ఎలా ఆడాలో బాగా నేర్చుకున్నాడు". అని కుంబ్లే అన్నాడు.ఇటీవలే ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్ట్ లో శ్రేయాస్ అయ్యర్ రెండో స్థానంలో నిలిచాడు. మిడిల్ ఆర్డర్ లో కీలక ఇన్నింగ్స్ లు ఆడుతూ మొత్తం 5 మ్యాచ్ ల్లో 60 యావరేజ్ తో 243 పరుగులు చేశాడు. వీటిలో 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఫైనల్లో 48 పరుగులు చేసిన అయ్యర్ మరో 21 పరుగులు చేసి ఉంటే గోల్డెన్ బ్యాట్ గెలుచుకునేవాడు. భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్ లో 530 పరుగులు చేశాడు. వీటిలో 2 సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# పిక్‌టాక్ : కాఫీ విత్ క్యూట్ నభా

పదేళ్ల క్రితం కన్నడ సినిమాలతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నభా నటేష్ తెలుగులో 2018లో నన్ను దోచుకుందువటే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. సుధీర్ బాబు హీరోగా నటించిన ఆ సినిమా కమర్షియల్‌గా అంతంత మాత్రమే ఆడినా నభా నటేష్‌కి మాత్రం మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. పక్కింటి అమ్మాయి అనే తరహాలో నటించడంతో పాటు, కొన్ని సీన్స్‌లో ఇలాంటి అమ్మాయిలు కావాలి, ఈతరం అబ్బాయిలకు ఇలాంటి అమ్మాయిలు అయితేనే బాగుంటుంది అనిపించేలా నటించింది. తెలుగులో ఆ సినిమాతో గుర్తింపు సొంతం చేసుకున్న నభా నటేష్ తక్కువ సమయంలోనే డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దృష్టిలో పడటంతో పెద్ద ఆఫర్ దక్కింది.

ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా నభా నటేష్ నటించిన విషయం తెల్సిందే. తక్కువ సమయంలోనే ఈమెకి టాలీవుడ్‌లో పాపులారిటీ దక్కడంతో ఎక్కువ సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది. అయితే కరోనా కారణంగా ఈమె ఆ మధ్య కాస్త స్లో అయి తిరిగి పుంజుకుంది. గత ఏడాది డార్లింగ్ అనే వెబ్ మూవీలో నటించడం ద్వారా నటిగా మరోసారి తన ప్రతిభను చూపించే అవకాశం దక్కించుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు నటన ప్రతిభ ఉండటం వల్ల నభా నటేష్ హీరోయిన్‌గా మంచి భవిష్యత్తు ఉందని అంటారు.లక్ కలిసి రాకపోవడంతో ఎక్కువ సినిమాలు చేయలేక పోయినా ఇలాంటి అందమైన క్యూట్ ఫోటోలను షేర్ చేసినప్పుడు తప్పకుండా నభా నటేష్ ముందు ముందు అయినా స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలుగుతుందని, తప్పకుండా మంచి ఆఫర్లు వస్తాయని అంతా అంటూ ఉంటారు. తాజాగా ఈమె కాఫీ టేబుల్ పై పెట్టుకుని క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. కాఫీ విత్ క్యూట్ నభా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత క్యూట్ ముద్దుగుమ్మ ఖాళీ లేకుండా సినిమాలు చేయాలి. కానీ ఈమె మాత్రం అంత బిజీగా కనిపించడం లేదని కొందరు అంటున్నారు.కర్ణాటకలో పుట్టి పెరిగిన నభా నటేష్ ఉడిపిలోని కాలేజ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. జాతీయ అవార్డు గ్రహీత ప్రకాష్ బెలవాడి ఆధ్వర్యంలో నాటకాల్లో నటించడంతో పాటు మోడలింగ్ ప్రారంభించింది. అక్కడ నుంచి వరుసగా సినిమాల్లో ఆఫర్లు సొంతం చేసుకుంది. భరతనాట్యంలో శిక్షణ తీసుకున్న కారణంగా ఈమె సినిమాల్లో డాన్స్‌తో మెప్పిస్తుంది. తెలుగులో ఈమె త్వరలో ఒక సినిమాకు సైన్ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం చర్చల దశలో ఆ సినిమా ఉన్నట్లు తెలుస్తోంది.



కృతి సనన్ వైట్‌లో ఎలిగెంట్‌గా కనిపిస్తోంది





మేఘా శుక్లా తన లేటెస్ట్ ఫోటోలతో ఇంటర్నెట్‌లో ఫైర్ చేసింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com